www.citytimesnews.com

# సిటీ టైమ్స్

తెలుగు దినపత్రిక

Hyderabad | Adilabad | Rangareddy | Nalgonda | Medak | Mahaboobnagar | Karimnagar | Warangal | Khammam | Nizamabad

సంపుటి - 26 | సంచిక - 36 | హైదరాబాద్ | గురువారం | తేదీ: 05.02.2026 | పేజీలు 8 | వెల రూ.3 | epaper.citytimesdaily.com


## చేతగానితనంగా భావిస్తున్నారా?

మా అభ్యర్థనను పట్టించుకోవడం లేదు

పోలీసులపై బండి సంజయ్ ఫైర్

పద్ధతి మార్చుకోకపోతే వేములవాడలోనే కూర్చుంటా..

2లో..

## మొయినాబాద్‌లో దారుణం

2లో..

మహిళా న్యాయవాది దారుణ హత్య

చేవెళ్ల కోర్టులో ప్రాక్టీస్ చేస్తున్న స్వప్న

ఆమె సొంత అన్ననే హత్య చేశాడు

కత్తితో పొడిచి, రాయితో కొట్టి చంపి

### ఆన్‌లైన్ గేమ్స్ ఆడొద్దన్నారని

# ముగ్గురు అక్కాచెల్లెళ్లు ఆత్మహత్య

- 9వ ఫ్లోర్ నుంచి దూకి అఘాయిత్యం
- ఫోన్‌లో కొరియన్ ఆన్‌లైన్ గేమింగ్‌కు బానిస
- ఉత్తర్‌ప్రదేశ్‌లోని గాజియాబాద్‌లో ఘటన
- కరోనా సమయంలో వారికి ఫోన్ అలవాటు

2లో..



**ఘాజియాబాద్, సిటీ టైమ్స్**

ఫోన్‌లో ఆన్‌లైన్ గేమింగ్‌కు విద్యార్థులు, యువత బానిసలవుతున్నారు . ఓ ఇంట్లో ఈ సమస్య తీవ్రరూపం దాల్చింది. ఆ గేమ్స్ ఆడొద్దన్నందుకు ముగ్గురు అక్కాచెల్లెళ్లు ఆత్మహత్య చేసుకోవడం సంచలనంగా మారింది. ఉత్తర్‌ప్రదేశ్‌లోని గాజియాబాద్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం..

# తెలంగాణ కోసం రేవంత్ పోరాడారా?

- రేవంత్ రెడ్డిపై హరీశ్ రావు ఫైర్
- తెలంగాణ కోసం మంత్రి పదవులు త్యాగం చేశా
- మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో హరీశ్
- ఏ ముఖం పెట్టుకుని ఓట్లు అడుగుతున్నారు



**హైదరాబాద్, సిటీ టైమ్స్**

తెలంగాణ కోసం తాము మంత్రి పదవులు త్యాగం చేశామని.. సీఎం రేవంత్‌రెడ్డి ఎప్పుడైనా రాష్ట్రం కోసం పోరాడారా? అని భారత రాష్ట్రసమితి ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు ప్రశ్నించారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మెదక్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ నేతలు ఏ ముఖం పెట్టుకుని మెదక్ ప్రజలను ఓట్లు అడుగుతున్నారని ధ్వజమెత్తారు. "మెదక్ నుంచి సిద్దిపేటకు ఆఫీసులను నేను తరలించానని అంటున్నారు. నేను తరలించిన ఆఫీస్ పేరు చెబితే నేనే తెచ్చిస్తా.

2లో..

### రేవంత్ రెడ్డి బినామీ కంపెనీకి

# వేల కోట్లు మళ్లిస్తున్నారు

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- ప్రభుత్వ అవినీతి బయటపెడుతోంది
- కేఎల్ఎస్ఆర్ కంపెనీ అవినీతి బాగోతం బయటకు వచ్చింది
- అందుకే రేవంత్ రెడ్డి హడావుడి చేస్తున్నారు
- దివాలా తీసిన కంపెనీలో ఆర్థిక లావాదేవీలు

7లో..

**హైదరాబాద్, సిటీ టైమ్స్**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వేల కోట్ల ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేసి తన బినామీ కంపెనీకి మళ్లిస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. కేఎల్ఎస్ఆర్ కంపెనీ అవినీతి బాగోతం బయటకు వచ్చిందని, అందుకే సీఎం రేవంత్ రెడ్డి హడావుడి చేస్తున్నారని విమర్శించారు. కేఎల్ ఎస్ ఆర్ మొదటి నుండి రేవంత్ రెడ్డికి బినామీ కంపెనీగా పనిచేస్తుందని, ముఖ్యమంత్రికి ఆ సంస్థకు మధ్య ఉన్న సంబంధాలు అందరికీ తెలిసినవని కేటీఆర్ నొక్కిచెప్పారు.





## లక్షలాది పేదలకు ఇళ్లు ఇస్తాం

## సీఎం రేవంత్ రెడ్డి వెల్లడి

ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఎదురే లేదు

విజయాన్ని ఎవరూ అడ్డుకోలేరని స్పష్టం

అభివృద్ధిని చూసి ప్రజలు ఓటు వేయాలి

మిర్యాలగూడ అభివృద్ధి కార్యక్రమానికి హాజరు

ప్రజా పాలన-ప్రజా విజయోత్సవ సభ

రేషన్ కింద సన్న బియ్యం ఇస్తున్నాం

ప్రొఫెసర్ జయశంకర్ జాతిపిత

పెండ్లం మొగుడి మాటలు రహస్యంగా విన్నారు

ఫోన్ ట్యాపింగ్ పై ఫైర్

ఇలాంటోళ్లకు నోటీసులు ఇస్తే గగ్గోలు పెడ్తున్నారు

### మున్సిపల్ ఎన్నికలయ్యాక

# రైతు భరోసా



**హైదరాబాద్, సిటీ టైమ్స్**

తెలంగాణలో జరిగిన అభివృద్ధిని చూసి మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు ఓటు వేయాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. మిర్యాలగూడ మండలం గూడూరులో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ శంకుస్థాపన చేశారు. అనంతరం ప్రజా పాలనప్రజా విజయోత్సవ సభలో మాట్లాడారు. మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ ముగిసిన తర్వాత రైతుల ఖాతాల్లోకి రైతు భరోసా డబ్బులు వేస్తామని ముఖ్యమంత్రి అన్నారు. 'కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రెండేళ్లలోనే రైతులకు లక్షా 10 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసింది ప్రభుత్వం. 25 లక్షల 30 వేల మంది రైతులకు 21 వేల కోట్ల రూపాయ అప్పులు మాఫీ చేశాం. అప్పుల నుంచి రైతులను విముక్తి చేశాం. మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికలు ముగిసిన వెంటనే.. రైతు భరోసా డబ్బులు జమ చేస్తాం. ఇందుకోసం 9 వేల కోట్ల రూపాయు ఖర్చు అవుతుంది. ఈ 9 వేల కోట్ల రూపాయలు రైతు ఖాతాల్లో నేరుగా వేస్తాం.' అని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు.

2లో..

## విద్యుత్ కనెక్షన్ల జారీలో కీలక మార్పులు

- నేటి నుండి అమలుకు నిర్ణయం
- ఈ మేరకు కొత్త మార్గదర్శకాలను జారీ
- రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి

7లో..

# తెలంగాణలో ఆర్ఆర్ ట్యాక్స్

- భాజపా జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీబ్
- ముస్లిం ఓటు బ్యాంకు కోసం
- కాంగ్రెస్ నేతలు ఆరాటపడుతున్నారు
- నిజాం నిరంకుశానికి వ్యతిరేకంగాపోరాడారు

9లో..



**మహబూబ్‌నగర్, సిటీ టైమ్స్**

ముస్లిం ఓటు బ్యాంకు కోసం కాంగ్రెస్ నేతలు ఆరాటపడుతున్నారని భాజపా జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీబ్ విమర్శించారు. మహబూబ్‌నగర్‌లోని ఎంవీఎస్ డిగ్రీ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన విజయ సంకల్ప్ సమ్మేళనంలో ఆయన ప్రసంగించారు.

### ఉగాది పండుగ రోజు

# గద్దర్ అవార్డుల పంపిణీ

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- ఫిలిం ఇండస్ట్రీకి కేంద్రంగా హైదరాబాద్
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- సమాజం కోసం, కళల ద్వారా జీవితాన్ని త్యాగం
- 6 నుంచి గద్దర్ సినిమా అవార్డుల స్క్రీనింగ్
- జ్యూరీ సభ్యుల సమావేశంలో డిప్యూటీ సీఎం

2లో..



**హైదరాబాద్, సిటీ టైమ్స్**

తెలుగు సినీ పరిశ్రమకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తుంది, దేశవ్యాప్తంగా ఫిలిం ఇండస్ట్రీకి హైదరాబాదును కేంద్రంగా చేయాలన్న ఆలోచనతో ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. బుధవారం సెక్రటేరియట్‌లో గద్దర్ సినిమా అవార్డుల జ్యూరీ సభ్యుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బాంబే, కలకత్తా, చెన్నై వంటి పట్టణాల్లో సినీ ఇండస్ట్రీ పెరగడానికి అంతగా అవకాశాలు లేవు, కానీ దేశంలో ఉన్న అన్ని భాషల ఇండస్ట్రీలను హైదరాబాద్‌లో విస్తరించడానికి సానుకూల అంశాలు అనేకం ఉన్నాయని తెలిపారు.

## జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కి క్లీన్‌చిట్

- అనర్హత పిటిషన్ కొట్టివేసిన స్పీకర్
- పార్టీ మారారనడానికి సరైన ఆధారాలు లేవు
- బీఆర్ఎస్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు

2లో..

# మిర్చి ఆల్ టైం రికార్డు

- భారీ రేటుకు అమ్ముడైన మిర్చి
- వరంగల్ ఎనుమాముల మార్కెట్‌లో
- క్వింటాల్ 37 వేల 100 రూపాయలు
- గత 4 సంవత్సరాల నుంచి ఇంత పెద్ద మొత్తం

9లో..











# అంతా అక్రమం.. అవినీతితో సక్రమం

**నిజాంపేట్, సిటీటైమ్స్:** నోరు మంచిదైతే ఊరు మంచిది అవుతుంది అనేది ఒకప్పటి మాట.. నోట్లు ముట్టజెప్పితే చట్టాలు చుట్టాలు అవుతాయని నేటి మాటగా మారింది. అవినీతి అక్రమాలకు తావు లేకుండా రూపొందించుకున్న చట్టం అందరికి సమానమే అనడం అందరూ అంటారు కానీ అమలు చేసే సమయంలో అవి తారుమారు కావడం ఖాయం. చట్టం ఎవరికి చుట్టం కాదనేది కాగితాలకే పరిమితమై పోయిందా? అంటే ఔననే సమాధానం నిజాంపేట్ సర్కిల్ పరిధిలో పుట్టగొడుగులా నిర్మిస్తున్న భారీ అక్రమ నిర్మాణాలే నిదర్శనంగా నిలుస్తున్నాయి.

## నిజాంపేట్ సర్కిల్ నీతిమాలిన నిర్మాణదారులు

## సామాన్యులకే చట్టం.. అక్రమార్కులకు చుట్టం?

- మున్సిపల్ చట్టాలు అంటే మాకు ఎందుకు భయం
- బరితెగించిన భవన నిర్మాణదారుల దురహంకారం
- 10 అడుగుల గల్లీలో 4అంతస్తులకు పైగా అనుమతులా?
- అనుమతులేమో రెసిడెన్షియల్.. కట్టడాలు కమర్షియల్
- జీరో సెట్ బ్యాక్ లు .. దర్జాగా రోడ్డు పైనే పిల్లర్ తవ్వకాలు
- పాత భవనాలపై ఇష్టానుసారంగా అదనపు అంతస్తులు
- చట్టాలు ఉల్లంఘించినా నోటీసులు ఇవ్వరు.. చర్యలు తీసుకోరు
- డిప్యూటీ కమిషనర్ పట్టించుకోరు.. టౌన్ ప్లానింగ్ ముందుకు రాదు
- నిలదీస్తున్న నిజాంపేట్ సర్కిల్ సామాజిక కార్యకర్తలు ప్రజలు




## సామాన్యులకే చట్టం.. అక్రమార్కులకు చుట్టం?

జీహెచ్ఎంసి పరిధిలోని నిజాంపేట్ సర్కిల్ లో మున్సిపల్ చట్టం అంటే మాకు ఎందుకు భయం అనే తీరుగా భవన నిర్మాణదారులు బరితెగించి బహుళ అంతస్తుల భవనాలు నిర్మిస్తున్నారు. బల్దియా బాసు అండగా ఉండగా ఏ చట్టం ఏం చేస్తుంది అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. సామాన్యులకు మాత్రం మున్సిపల్ చట్టం శాపంగా మారుతుంది. అదే బడా బిల్డర్లకు చుట్టంగా మారుతోందా? అనే విమర్శలు నిజాంపేట్ సర్కిల్ పరిధిలో బహిరంగంగా వినిపిస్తున్నాయి. ఓ వైపు మున్సిపల్ చట్టంలోని ఏదో లోపం చూపించి సామాన్యుల నిర్మాణాలను నిర్దాక్షిణ్యంగా కూల్చివేస్తూ చట్టప్రకారం చర్యలు తీసుకుంటున్నామని సర్కిల్ అధికారులు ప్రకటనలు చేయడం సరే సరి.. మరి అదే చట్టాన్ని ఉల్లంఘించి అణువు కానీ చోట ఆకాశ హర్మ్యాలు కట్టేస్తున్న బిల్డర్లకు ఎందుకు వర్తించడం లేదో? అనే ప్రశ్నలు అధికారుల పనితీరును నిలదీస్తున్నాయి. వందలాది బహుళ అంతస్తులు నిర్మిస్తుంటే అంతా అక్రమంగా కొనసాగుతుంటే.. అధికారులకు కనబడటం లేదా.. అధికారుల అవినీతి మంత్రంతో అక్రమ నిర్మాణాలన్నీ సక్రమ నిర్మాణాలుగా మారిపోతున్నాయా ? అని విమర్శలు మిన్నంటుతున్నాయి.



## 10 అడుగుల గల్లీలో 4 అంతస్తులకు పైగా అనుమతులా?

మున్సిపల్ చట్టం ప్రకారం 10 అడుగుల కాలనీలో స్టిల్ట్ 2 అనుమతులు ఇవ్వాలి.. కానీ అక్రమ భవన నిర్మాణదారుల కాసులకు కక్కుర్తి పడుతున్న కొందరు అధికారులు పది ఫీట్ల గల్లీలో 4అంతస్తులకు పైగా అనుమతులు ఇవ్వడం, చట్టాన్ని తుంగలో తొక్కి ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టి తమ జేబులు నింపుకుంటున్నారనే అనుమానాలకు తావిస్తోంది. మున్సిపల్ చట్టం ప్రకారం అనుమతులు ఇవ్వాల్సిన అధికారులే అవినీతికి పాల్పడి అడ్డగోలు నిర్మాణాలకు వత్తాసు పలుకుతుంటే చట్టాన్ని ఎవరు కాపాడాలి. ఇది ఇలాగే కొనసాగితే జరిగి ప్రమాదాల నుంచి ప్రజలను కాపాడేదెవరూ? అని సామాజిక కార్యకర్తలు ప్రశ్నిస్తున్నారు. నిజాంపేట్ సర్కిల్ పరిధిలో అవినీతి రాజ్యమేలుతోందని పుకార్లు షికారు చేస్తున్నాయి. అంతస్తుకు ఇంత ముడుపులు ముట్టజెప్పితే చాలు ..ఏ చట్టం ఎలా ఉన్నా సరిచేసి అనుమతి స్తామనే విధంగా కొందరు అధికారులు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు చర్చనీయాంశంగా మారాయి. అవినీతి కోరల్లో నిజాంపేట్ సర్కిల్ కొట్టుమిట్టాడుతోందని, ఇదే అదునుగా పాత భవనాన్ని కొత్తగా చేసుకోని సొమ్ము చేసుకునే బిల్డర్లు బరితెగించి నిర్మాణాలు చేపడుతున్నారనే వాదనలు బలంగా వినిపిస్తున్నాయి.

## డిప్యూటీ కమిషనర్ పట్టించుకోరు.. టౌన్ ప్లానింగ్ ముందుకు రాదు

అత్యంత ప్రమాదభరితమైన బహుళ అంతస్తులు భారీ షెడ్లు భవనాలు నిర్మిస్తున్నారని నిజాంపేట్ సర్కిల్ కార్యాలయానికి వెళ్లి ప్రజావాణిలో పలు మార్లు ఫిర్యాదులు చేసినా కూడా కనీసం డిప్యూటీ కమిషనర్ పట్టించుకోవడం లేదని, టౌన్ ప్లానింగ్ అధికారులు అడుగు బయట పెట్టడం లేదని స్థానిక సామాజిక కార్యకర్తలు వాపోతున్నారు. పది ఫీట్ల గల్లీలో నాలుగైదు అంతస్తుల భవనాలు నిర్మిస్తుంటే చట్టాలను ఉల్లంఘించి నిర్మాణాలు చేపడుతుంటే అధికారులు ఎందుకు మౌనం వహిస్తున్నారో సమాధానం చెప్పాలని నిజాంపేట్ సర్కిల్ సామాజిక కార్యకర్తలు ప్రజలు ప్రశ్నిస్తున్నారు. జీరో సెట్ బ్యాక్ లు .. దర్జాగా రోడ్డు పైనే పిల్లర్ తవ్వకాలు, పాత భవనాలపై ఇష్టానుసారంగా అదనపు అంతస్తులు చూస్తుంటే మున్సిపల్ చట్టాలంటే బిల్డర్లకు లెక్క లేకుండా పోయిందని స్పష్టం అవుతుంది. నిజాంపేట్ సర్కిల్ ఇష్టానుసారంగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్న తీరు ఎంత పకడ్బందీ చట్టాలు రూపొందించినా అక్రమ కట్టడాలకు అడ్డుకట్టబడడం లేదని, చట్టాన్ని కఠినంగా అమలు చేయాల్సిన అధికారులే నిర్లక్ష్యం చేయడం ముడుపుల రూపంలో అక్రమ కట్టడాలను ప్రోత్సహించడంతో నిర్మాణదారులు నచ్చినట్టుగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. మరి ఇప్పటికైనా డిప్యూటీ కమిషనర్ స్పందించి అక్రమ నిర్మాణాల విషయంలో మేల్కొని చర్యలకు ఆదేశిస్తారా.. లేదా ? వేచి చూడాల్సిందే..

## రెసిడెన్షియల్ పర్మిషన్లు.. కమర్షియల్ కంస్ట్రక్షన్లు

బల్దియా టౌన్ ప్లానింగ్ విభాగంలో స్పష్టంగా సూచించిన చట్టాలను తుంగలో తొక్కి కొందరు అధికారులు వ్యవహరిస్తున్నారు అనడానికి నిజాంపేట్ సర్కిల్ పరిధిలో పదుల సంఖ్యలో నిర్మిస్తున్న కమర్షియల్ కట్టడాలు నిదర్శనంగా నిలుస్తున్నాయి. అనుమతులేమో రెసిడెన్షియల్ తీసుకొని దర్జాగా అంతస్తులపై అంతస్తులతో కమర్శియల్ వాణిజ్య సముదాయాలు నిర్మిస్తున్న తీరు అధికారుల అలసత్వానికి, నిర్లక్ష్యానికి , అంతకు మించి అవినీతి ఆరోపణలకు అద్దంపడుతోంది. జీరో సెట్ బ్యాక్ లతో దర్జాగా రోడ్డు పైనే పిల్లర్ తవ్వకాలు చేపట్టిన తీరు టౌన్ ప్లానింగ్ విభాగం పనితీరును ప్రశ్నిస్తుంది. పాత భవనాలపై ఇష్టానుసారంగా అదనపు అంతస్తులు నిర్మిస్తుంటే చట్టాలు ఉల్లంఘించినా నోటీసులు ఇవ్వకుండా.. చర్యలు తీసుకోకుండా మౌనం వహిస్తున్న అధికారులపై అనుమానాలకు తావిస్తోంది.










## వైభవంగా రాజరాజేశ్వర స్వామి
# కళ్యాణ మహోత్సవం

**మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ప్రత్యేక పూజలు**

**కుత్బుల్లాపూర్, సిటీటైమ్స్:**

మేడ్చల్ పరిధిలోని అద్వెల్లి లో బుధవారం శ్రీ రాజరాజేశ్వర స్వామివారి కల్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. అందులో భాగంగా ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు స్వామివారి కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ స్వామివారి కళ్యాణం తిలకించి ఆ రాజ రాజేశ్వర స్వామి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం ఈ కళ్యాణ మహోత్సవానికి హాజరైన జగద్గురు హంపి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విద్యారణ్య భారతి స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి శాలువాతో సత్కరించి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, ఆలయ ధర్మకర్త రొయ్యలపల్లి మల్లేష్ గౌడ్, ఇతర ప్రజాప్రతినిధులు, భక్తులు అధిక సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి వారి కృపా
# ప్రజలందరిపై ఉంటుంది



**పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ**

**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 4 (సిటీటైమ్స్):**

వెంకటేశ్వర స్వామి వారి కృపా కటాక్షాలతో ప్రజలందరు సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ స్వామి వారి కృపా ప్రజలందరి పై ఉంటుంది అని పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ తెలిపారు. బుధవారం హఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని మైత్రి నగర్ లో గల శ్రీ అలివేలు మంగా గోదా సమేత వెంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో పంచాదశ (15వ) వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా జరిగిన శ్రీ వెంకటేశ్వర స్వామి వార్ల దివ్య తిరుకళ్యాణ మహోత్సవం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ప్రత్యేక పూజలు నిర్వహించారు.వెంకటేశ్వర స్వామి కల్యాణం అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా నిర్వహించిన ఆలయ కమిటీలు నిర్వాహకులను అభినందించారు.ఈ కార్యక్రమం లో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, లక్ష్మారెడ్డి, రాధాకృష్ణ, సుబ్రమణ్యం, రామచంద్రారెడ్డి, కృష్ణ రెడ్డి, సుబ్బారావు, రామకృష్ణ, శ్రీనివాస్ రెడ్డి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లి నియోజకవర్గం
# అభివృద్ధికి కృషి చేయాలి

**జోనల్ కమిషనర్ తో పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ సమీక్ష**

**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 4 (సిటీటైమ్స్):**

శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో నెలకొన్న పలు సమస్యలు ,చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై దృష్టి సారించి పరిష్కరించేందుకు కృషి చేయాలని శేరిలింగంపల్లి జోన్ జోనల్ కమిషనర్ హేమంత్ బోర్ఖడేని పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ కోరారు. బుధవారం శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తో జోనల్ కమిషనర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఆరెకపూడి గాంధీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో నెలకొన్న పలు సమస్యలు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై జోనల్ కమిషనర్ తో చర్చించారు. పెండింగ్ లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని, అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని కోరారు. ప్రజలకు అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలని, రోడ్ల మరమ్మత్తులు చేపట్టాలని జోనల్ కమిషనర్ హేమంత్ బోర్ఖడే దృష్టికి తీసుకువెళ్లారు. అదేవిధంగా చెరువుల సుందరీకరణ, చెరువులలో పేరుకుపోయిన గుర్రపు డెక్క తొలగింపు మరియు పార్క్ లు అభివృద్ధి చేపట్టాలని, రోడ్ల మరమ్మతులు చేపట్టాలని, అభివృద్ధి విషయంలో ఎక్కడ రాజీ పడకూడదని, అధికారులతో చర్చించి తక్షణమే చర్యలు తీసుకోవాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా మౌలిక వసతులు ఏర్పాటుకు కృషి చేయాలని పిఏసి చైర్మన్ గాంధీ తెలిపారు. దీనిపై జోనల్ కమిషనర్ హేమంత్ బోర్ఖడే సానుకూలంగా స్పందించారని తెలిపారు.







## అభివృద్ధి నినాదం...శంకర్‌పల్లి
# వీధుల్లో బీఆర్ఎస్ ప్రచారం

- **మున్సిపల్ ఎన్నికల్లో 2, 3 వార్డులకు ఇన్‌చార్జ్‌గా కొమిరిశెట్టి సాయిబాబా నియామకం**
- **ఇంటింటి ప్రచారంలో సంక్షేమ పథకాలు, అభివృద్ధిపై ఓటర్లకు వివరణ**

**శంకర్‌పల్లి, ఫిబ్రవరి 4 (సిటీటైమ్స్):**

మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో అభివృద్ధి, సంక్షేమమే ప్రాతిపదికగా బీఆర్ఎస్ పార్టీ శంకర్‌పల్లి మున్సిపాలిటీలో ప్రచారాన్ని వేగవంతం చేసింది. గత పాలనలో చేపట్టిన అభివృద్ధి పనులు, అమలు చేసిన సంక్షేమ పథకాలే ప్రజల విశ్వాసానికి పునాదిగా నిలుస్తాయన్న ధీమాతో పార్టీ క్షేత్రస్థాయిలో ప్రచారాన్ని విస్తరించింది. ఈ క్రమంలో మహేశ్వరం శాసనసభ్యులు పట్లోళ్ల సబితా ఇంద్రా రెడ్డి నిర్ణయంతో శంకర్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని 2వ, 3వ వార్డులకు శేరిలింగంపల్లి సీనియర్ నాయకుడు, గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబాను ఇన్‌చార్జ్‌గా నియమించారు. అనంతరం బుధవారం బీఆర్ఎస్ పార్టీ 3వ వార్డు అభ్యర్థి సుద్దగోని స్వర్ణలత శ్రీనివాస్ గౌడ్‌కు మద్దతుగా శంకర్‌పల్లి 3వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో అమలైన సంక్షేమ పథకాలు, మౌలిక వసతుల కల్పన, స్థానికంగా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ఓటర్లకు వివరించారు. ప్రజల సంక్షేమమే కేంద్రంగా గతంలో చేసిన పనులే భవిష్యత్తుకు హామీగా నిలుస్తాయని, అదే నమ్మకంతో బీఆర్ఎస్ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలని కొమిరిశెట్టి సాయిబాబా ఓటర్లను విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో రాగం జంగయ్య యాదవ్, రాజు ముదిరాజ్, శామ్లెట్ శ్రీనివాస్, నరేష్ సింగ్, దారుగుపల్లి పరమేష్, నరేష్‌తో పాటు స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని పార్టీ ప్రచారాన్ని విజయవంతం చేశారు.

## నమ్మకమే ప్రాణం తీసింది...
# ఒంటరిగా ఉన్న వృద్ధురాలిపై హత్య

- **బంగారు ఆభరణాల కోసం సుత్తెతో దాడి చేసి హత్య**
- **24 గంటల్లో నిందితురాలిని అరెస్ట్ చేసిన దుండిగల్ పోలీసులు**

**సైబరాబాద్, ఫిబ్రవరి 4 (సిటీటైమ్స్):**



ఒంటరిగా జీవిస్తున్న వృద్ధురాలిపై నమ్మకాన్నే ఆయుధంగా మలుచుకుని దారుణ హత్యకు పాల్పడ్డ ఘటన దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో కలకలం రేపింది. చర్చి గాగిలాపూర్ గ్రామానికి చెందిన చిన్నబత్తిని సుశీలమ్మ (85)ను ఆమె ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో సుత్తెతో తలపై మోది హత్య చేసి, బంగారు ఆభరణాలు అపహరించిన కేసును పోలీసులు 24 గంటల్లోనే ఛేదించారు. ఈ ఘటనకు సంబంధించి Cr.No:108/2026 కింద బిఎన్ఎస్ సెక్షన్లు 103, 305 ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు మేడ్చల్ డివిజన్ ఏసీపీ సీ.హెచ్. శంకర్ రెడ్డి తెలిపారు. మృతురాలు సుశీలమ్మ ఇంట్లో ఒంటరిగా నివసిస్తుండగా, అదే గ్రామానికి చెందిన పి. కవిత (36) గతంలో ఆమె వద్ద సుమారు 15 రోజుల పాటు మేస్త్రీ పనులు చేసినట్లు పోలీసుల విచారణలో తేలింది. ఈ పరిచయాన్నే ఆసరాగా తీసుకున్న కవిత, ఈ నెల 2వ తేదీ మధ్యాహ్నం 2.30 గంటల సమయంలో సుశీలమ్మ ఇంటికి వెళ్లి ఆమె ఒంటరిగా ఉన్నదాన్ని గమనించి సుత్తెతో తలపై మోది హత్య చేసి, చెవి కమ్మలు, బంగారు ఉంగరాన్ని తీసుకుని పరారైనట్లు ఏసీపీ వివరించారు. ఘటనపై కేసు నమోదు చేసిన వెంటనే దుండిగల్ పోలీసులు సీసీఎస్, ఎస్ఓటీ బృందాలతో కలిసి దర్యాప్తు ముమ్మరం చేసి, పరిసర ప్రాంతాల్లోని సీసీటీవీ ఫుటేజీతో పాటు సాంకేతిక ఆధారాలను విశ్లేషించి నిందితురాలిని ఈ నెల 3వ తేదీ రాత్రి 9.30 గంటలకు అరెస్ట్ చేశారు. ఆమె వద్ద నుంచి దొంగిలించిన బంగారు చెవికమ్మల జత, బంగారు ఉంగరాన్ని స్వాధీనం చేసుకున్నారు.ఈ కేసు ఛేదనలో కీలకంగా మారిన సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసిన చర్చి గాగిలాపూర్‌కు చెందిన శ్రీకర్ రెడ్డిని సన్మానించనున్నట్లు పోలీసులు తెలిపారు. మేడ్చల్ డివిజన్ ఏసీపీ సీ.హెచ్. శంకర్ రెడ్డి పర్యవేక్షణలో దుండిగల్ పోలీస్, సీసీఎస్, ఎస్ఓటీ బృందాలు సమన్వయంతో పనిచేసి తక్కువ సమయంలోనే ఈ హత్య కేసును ఛేదించాయని అధికారులు వెల్లడించారు.

## గత పాలకుల నిర్లక్ష్యంతోనే
# అలియాబాద్ అభివృద్ధి జరగలేదు

- **మేడ్చల్ నియోజకవర్గంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రచారం**
- **ఘన స్వాగతం పలికిన డిసిపి అధ్యక్షులు, అసెంబ్లీ ఇంచార్జీలు**

**మేడ్చల్, సిటీటైమ్స్:**




గత పాలకుల నిర్లక్ష్యం వల్ల అలియాబాద్ మున్సిపాలిటీ అభివృద్ధి వెనుకబడిందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల సంక్షేమమే లక్ష్యంగా రైతులు, కార్మికులు, మహిళలు, యువతకు ఉపయోగపడే పథకాలను అమలు చేస్తూ ప్రజా ప్రభుత్వంగా ముందుకు సాగుతోందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం మేడ్చల్ నియోజకవర్గంలోని అలియాబాద్ మున్సిపాలిటీలో జరుగుతున్న ఎన్నికల ప్రచారంలో భాగంగా మేడ్చల్ మల్కాజ్‌గిరి పార్లమెంటరీ ఇంచార్జి, రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రచారానికి వచ్చిన సందర్భంగా డీసీసీ అధ్యక్షులు తోటకూర వజ్రేశ్ యాదవ్ , కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి మంత్రికి ఘన స్వాగతం పలికారు. అలియాబాద్ మున్సిపాలిటీ పరిధిలో నిర్వహించిన భారీ రోడ్‌షోలో కాంగ్రెస్ పార్టీ జెండాలతో వీధులు మార్మోగిపోయాయి. ప్రజల నుంచి వెల్లువెత్తిన మద్దతు కాంగ్రెస్ పార్టీపై ఉన్న విశ్వాసానికి నిదర్శనంగా నిలిచింది. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజల జీవితాల్లో ప్రత్యక్ష మార్పు తీసుకువచ్చాయని, దీనిని కార్యకర్తలు ప్రతి గడపకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించి, అలియాబాద్,మూడు చింతలపల్లి ఎల్లంపేట్, మున్సిపాలిటీల పై కాంగ్రెస్ జెండా ఎగరవేయాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తదని ఆయన స్పష్టం చేశారు. ఈ ఎన్నికలు కేవలం మున్సిపల్ ఎన్నికలు మాత్రమే కాదని, ప్రజల పక్షాన నిలిచే కాంగ్రెస్ పార్టీకి ప్రజా వ్యతిరేక శక్తులకు మధ్య జరుగుతున్న పోరాటమని అన్నారు. అలియాబాద్, మూడు చింతలపల్లి, ఎల్లంపేట్ మున్సిపాలిటీల చైర్మన్ పదవిని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుని, నిజమైన అభివృద్ధి పాలనకు నాంది పలకాలని కార్యకర్తలకు మంత్రి గట్టి పిలుపునిచ్చారు.

# చిన్నతనం నుంచే పిల్లలకు విలువలు నేర్పించాలి

**ఖమ్మం, సిటీ టైమ్స్**

చిన్నతనం నుంచే పిల్లలకు మంచి విలువలు నేర్పించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ అన్నారు. జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా మహిళా సాధికారిక కేంద్రం, మహిళాశిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాన్ని ఆమె జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నారులకు గుడ్, బ్యాడ్ టచ్‌లపై అవగాహన కల్పించాలన్నారు. పిల్లలు ప్రతి విషయం తల్లిదండ్రులతో పంచుకునేలా వారికి స్వేచ్ఛ ఇవ్వాలన్నారు. ఇంట్లో ఆడ, మగ పిల్లలను సమానంగా చూడాలని, సమాజంలో ఇతరులను ఎలా గౌరవించాలో నేర్పించాలని చెప్పారు. చిన్నతనంలోనే పిల్లలను క్రమశిక్షణలో పెట్టాలని, మొబైల్ ఫోన్లకు దూరంగా ఉంచాలన్నారు. అనంతరం గుడ్, బ్యాడ్ టచ్‌లపై కేజీవీబీ విద్యార్థినుల నాటక ప్రదర్శన, నృత్యప్రదర్శన, రూరల్ ప్రాజెక్టు అంగన్వాడీ పిల్లల వెల్ బేబీషో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిణి వేల్పుల విజేత, సీడబ్ల్యూసీ చైర్మన్, ప్రతినిధులు, సిడిపిఓ, డి.హెచ్.ఈ.డబ్ల్యూ సమ్రీన్, సంబంధిత అధికారులు, అంగన్వాడీ టీచర్లు, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.







# మీ శ్రేయోభిలాషిగా వస్తున్న...!



**- ఆదరించి ఆశీర్వదించండి..!!**
**- 26 వ వార్డు లో కాంగ్రెస్ ప్రచారానికి అపూర్వ స్పందన**
**- ఆదరించి గెలిపిస్తే... వార్డును అభివృద్ధి చేసి చూపిస్తా**
**- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి షేక్ షఫీ**

**వనపర్తి, సిటీ టైమ్స్ ఫిబ్రవరి 04**

మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారాలు జోరుగా జరుగుతున్నాయి. అందులో భాగంగా మున్సిపాలిటీలోని 26వ వార్డులో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి షేక్ షఫీ ప్రచారానికి అపూర్వ స్పందన వచ్చింది. వార్డులల్లో నెలకొన్న సమస్యలపై క్షుణంగా ప్రజల అభిప్రాయాలతో తెలుసుకున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉందని కాంగ్రెస్ ప్రభుత్వం వల్ల మున్సిపాలిటీలో మరింత అభివృద్ధి జరుగుతుందని ప్రజలకు వివరించారు. రేవంత్ రెడ్డి సర్కార్ లో సబండ వర్గాలకు మేలు జరుగుతుందని ప్రజలందరూ విశ్వసిస్తున్నారని ధీమా వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే మేఘా రెడ్డి, తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి సహకారంతో 26వ వార్డును రెట్టింపు అభివృద్ధి చేస్తానని తెలిపారు.ఈ సందర్భంగా గడపగడప ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి షేక్ షఫీ కైరున్ లు మాట్లాడుతూ... రేవంత్ రెడ్డి సర్కార్ బడుగు బలహీన వర్గాల కోసం పురోగతియే లక్ష్యంగా.. పనిచేస్తూ ముందుకు సాగుతున్నారని. కాంగ్రెస్ పార్టీ తోనే సభండ వర్గాలకు మేలు జరుగుతుందని అన్నారు. వార్డులలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. మున్సిపాలిటీ ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపిస్తే వార్డును అభివృద్ధి చేయడానికి తను శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. ప్రజలు ఎక్కడ చూసినా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని కంకణం కట్టుకొని జననిరాజనం పలుకుతున్నారని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి షేక్ షఫీ కైరున్ తెలిపారు.



## నిమ్స్ లో వరల్డ్ క్యాన్సర్ డే సందర్భంగా
# అవగాహన ర్యాలీ – ఉచిత స్క్రీనింగ్ శిబిరం



**పంజాగుట్ట, ఫిబ్రవరి 04,(సిటీ టైమ్స్):**

వరల్డ్ క్యాన్సర్ డే (ఫిబ్రవరి 4) సందర్భంగా నిమ్స్ మెడికల్ ఆంకాలజీ విభాగం ఆధ్వర్యంలో క్యాన్సర్ అవగాహన ర్యాలీ మరియు ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం నిర్వహించబడింది. ఈ సంవత్సరం థీమ్ "యునైటెడ్ బై యూనిక్".

నిమ్స్ బంజారాహిల్స్ ప్రాంగణం నుండి పంజాగుట్ట గేట్ వరకు నిర్వహించిన అవగాహన ర్యాలీని నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ భీరప్ప నగరి ప్రారంభించారు. విభాగాధిపతులు, వైద్యులు, సిబ్బంది, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

లెర్నింగ్ సెంటర్‌లో జరిగిన అవగాహన సభలో డైరెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వ సహకారంతో నిమ్స్‌లో అందుబాటులో ఉన్న ఆధునిక క్యాన్సర్ నిర్ధారణ, టార్గెటెడ్ థెరపీ మరియు చికిత్సా సదుపాయాలను వివరించారు.ఈ సందర్భంగా డాక్టర్. సదశివుడు గుండేటి ముందస్తు గుర్తింపుతో క్యాన్సర్ నయం అయ్యే అవకాశాలపై వివరించారు.

డాక్టర్. సత్యనారాయణ క్యాన్సర్ సేవల్లో సౌకర్యాల మెరుగుదలపై మాట్లాడారు.

డాక్టర్ శాంతివీర్ ఉప్పిన్ ఉచిత ఆంకోపాథాలజీ పరీక్షలపై తెలిపారు.

డాక్టర్. రంగనాథ్ రోబోటిక్ సర్జరీ సదుపాయాలపై వివరించారు.డాక్టర్ మౌనిక మాలిక్ ఇరుకుల్లా ఆధునిక రేడియేషన్ యంత్రం త్వరలో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

పారలల్‌గా నిర్వహించిన ఉచిత స్క్రీనింగ్ శిబిరంలో బ్రెస్ట్, సర్వికల్, హెడ్ & నెక్ క్యాన్సర్లకు



పరీక్షలు నిర్వహించారు. సుమారు 250 మందికి పైగా నమోదు చేసుకోగా, 130 పాప్ స్మియర్ పరీక్షలు డాక్టర్. రాధికా ఆధ్వర్యంలో, 100 మామోగ్రఫీ పరీక్షలు రేడియాలజీ విభాగం ద్వారా నిర్వహించబడ్డాయి. క్యాన్సర్ లక్షణాలు, ముందస్తు గుర్తింపుపై హ్యాండౌట్లు పంపిణీ చేశారు.కార్యక్రమ నిర్వహణలో పీబీసీఆర్ విభాగాధిపతి డాక్టర్ శ్రీహరి ఉప్పలపాటి మరియు వారి బృందం విశేష సహకారం అందించారు.ముందస్తు గుర్తింపు, క్యాన్సర్ నివారణ, ప్రజల్లో అవగాహన, అందుబాటు స్క్రీనింగ్ సేవల ప్రాధాన్యాన్ని ఈ కార్యక్రమం ద్వారా నిమ్స్ మరోసారి చాటిచెప్పింది.

# 30వ వార్డులో 'గులాబీ' జైత్రయాత్ర

**- అభివృద్ధి పథంలో వాకిటి శ్రీధర్ భారీ జన సమూహంతో ప్రచారం**

**వనపర్తి సిటీ టైమ్స్ ఫిబ్రవరి 04**

మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా 30వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ నిర్వహిస్తున్న ప్రచారం ప్రభంజనంలా కొనసాగుతోంది. మాజీ మంత్రి, నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆశీస్సులతో ఐదవసారి విజయకేతనం ఎగురవేయడమే లక్ష్యంగా శ్రీధర్ తన వార్డులో సుడిగాలి పర్యటన చేస్తున్నారు. బుధవారం ఐజా కాలనీ, విగ్నేశ్వర కాలనీ, సాయి నగర్, జంగిడి పురం, నంది హిల్స్ మరియు న్యూ టౌన్ కాలనీల్లో నిర్వహించిన ప్రచారానికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు.

అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ – వాకిటి శ్రీధర్

గతంలో మున్సిపల్ వైస్ చైర్మన్‌గా పనిచేసిన సమయంలో వాకిటి శ్రీధర్ వార్డు రూపురేఖలను మార్చడంలో కీలక పాత్ర పోషించారు.

ప్రతి వీధిలో సీసీ రోడ్ల నిర్మాణం, మెరుగైన డ్రైనేజీ వ్యవస్థను అందుబాటులోకి తెచ్చారు.

తాగునీటి సౌకర్యం మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ స్వచ్ఛమైన తాగునీరు అందేలా చర్యలు తీసుకున్నారు.

పార్కుల సుందరీకరణ అభివృద్ధి, వీధి దీపాల ఏర్పాటుతో వార్డును అన్ని రంగాల్లో ముందంజలో నిలిపారు.

అభివృద్ధిని పరుగులు పెట్టించిన నేతగా ప్రజల మనసుల్లో ఆయన సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నారు.

ప్రచారంలో శ్రీధర్ మాట్లాడుతూ.. బిఆర్ఎస్ పార్టీ అంటేనే 'ప్రగతికి నిదర్శనం' అని పేర్కొన్నారు. నిరంజన్ రెడ్డి నాయకత్వంలో వనపర్తి జిల్లా ఎంతగానో అభివృద్ధి చెందిందని, అదే స్ఫూర్తితో 30వ వార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దినట్లు తెలిపారు. "ప్రజల కష్టసుఖాలు తెలిసిన నేతగా, గత నాలుగు పర్యాయాలుగా నాకు అండగా నిలిచిన ప్రజలే ఈసారి కూడా భారీ మెజారిటీతో నన్ను గెలిపిస్తారని నమ్ముతున్నాను" అని ధీమా వ్యక్తం చేశారు. ప్రజా మద్దతు గెలుపుపై ధీమా తో ప్రచారంలో మహిళలు హారతులు పట్టి, పూలవర్షం కురిపిస్తూ శ్రీధర్ కి ఘనస్వాగతం పలికారు. భారీ ఎత్తున తరలివచ్చిన కార్యకర్తలు, మద్దతుదారుల నినాదాలతో కాలనీలు గులాబీమయంగా మారాయి. న్యూ టౌన్, సాయి నగర్ వంటి ప్రాంతాల్లో గతంలో ఎన్నడూ లేని విధంగా జరిగిన అభివృద్ధిని చూసి ప్రజలు స్వచ్ఛందంగా మద్దతు తెలుపుతున్నారు. నిరంతరం అందుబాటులో ఉంటూ, సమస్యల ముందుండే వాకిటి శ్రీధర్ రే మళ్ళీ తమ వార్డు కౌన్సిలర్‌గా వాకిటి శ్రీధర్ రే ఉండాలని స్థానిక ప్రజలు తెలిపారు







## 14 నుంచి శ్రీ భద్రకాళీ సమేత వీరభద్రస్వామి వారి బ్రహ్మోత్సవాలు

**- ఉత్సవ కమిటి సభ్యులు కాసుల మల్లిఖార్జున్**





**హైదరాబాద్, ఫిబ్రవరి 04, (సిటీ టైమ్స్):**

కురవి శ్రీ వీరభద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో శ్రీ భద్రకాళీ సమేత వీరభద్రస్వామి వారి బ్రహ్మోత్సవాలు ఈ నెల 14వ తేదీ నుంచి మార్చి 1వ తేదీ వరకు జరుగుతాయని ఉత్సవ కమిటి సభ్యులు కాసుల మల్లిఖార్జున్ తెలిపారు. శ్రీ వీరభద్రస్వామి సేవా సమితి అధ్యక్షులు, సంఘ సేవకులు షాబాద్ వెంకటేశం, ప్రధాన కార్యదర్శి కాసుల వినోద్ లతో కలిసి బుధవారం కాచిగూడలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 14న అంకురార్పణ, 15న మహాశివరాత్రి, శ్రీ స్వామివారి కళ్యాణోత్సవం, 18న తెప్పోత్సవం, 20న రథోత్సవం, 21న బండ్లు తిరుగుట, 22న వసంతోత్సవం, త్రిశూలస్నానం, నాగవెల్లి, 23న పవళింపు సేవ, 27న శ్రీ పార్వతి రామలింగేశ్వరస్వామి వారి కళ్యాణోత్సవం, మార్చి 1న పదహారు రోజుల పండుగ జరుగుతుందని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని వారు విజ్ఞప్తి చేశారు. శ్రీ వీరభద్ర సేవా సమితి ఆధ్వర్యంలో ఈనెల 16వ తేదీన 4వేల మందికి పైగా భక్తులకు అన్నప్రసాద వితరణ ఉంటుందని తెలిపారు. డిప్యూటీ స్పీకర్ జె.రాంచందర్ నాయక్, ఉత్సవ కమిటి చైర్మన్ కూర రవీందర్ రెడ్డి, ఆలయ కార్య నిర్వహణాధికారి సత్యనారాయణల నేతృత్వంలో బ్రహ్మోత్స ఏర్పాట్లు ఘనంగా జరుగుతున్నాయని తెలిపారు. నర్రా దేవేందర్. కొండూరు వినోద్ కుమార్, విజయ్. ఆనంద్, చిత్రంజన్, హరిబాబు, కె. దేవేందర్, కె.రమణ, కె.చంద్రుడు, సతీష్‌కుమార్, సాయి కిరణ్, కిషోర్, విజయభారతి, శ్వేత, స్రవంతి, స్వాతి, లక్ష్మి, వందన, తదితరులు పాల్గొన్నారు.



## వనపర్తి జిల్లా RSETI లో తొలి పుట్టగొడుగుల సాగు శిక్షణ విజయవంతం: బి. అనిల్ కుమార్

**వనపర్తి ఫిబ్రవరి 4 (సిటీ టైమ్స్)**

వనపర్తి జిల్లా యూనియన్ బ్యాంకు వారి సౌజన్యన్యంతో నూతనంగా స్థాపించబడిన గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ (RSETI)లో తొలిసారిగా నిర్వహించిన పుట్టగొడుగుల సాగు శిక్షణ కార్యక్రమం విజయవంతంగా పూర్తయినట్లు ఆ సంస్థ డైరెక్టర్ బి. అనిల్ కుమార్ తెలిపారు.ఈ శిక్షణ కార్యక్రమాన్ని వనపర్తి జిల్లా కలెక్టర్ మరియు మేజిస్ట్రేట్ గౌరవనీయులు శ్రీ ఆదర్శ్ సురభి, ఐఏఎస్ గారు, ఇతర జిల్లా స్థాయి అధికార ప్రముఖుల సమక్షంలో అధికారికంగా ప్రారంభించారు. గ్రామీణ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు వారు పేర్కొన్నారు.ఈ శిక్షణలో భాగంగా 27 మంది శిక్షణార్థులకు పుట్టగొడుగుల సాగుపై సిద్ధాంత మరియు ప్రాయోగిక అవగాహన కల్పించారు. పుట్టగొడుగుల సాగుకు అవసరమైన ముడి సరుకుల ఎంపిక, తయారీ విధానం, ఇన్క్యుబేషన్ ప్రక్రియ, సంరక్షణ, హార్వెస్టింగ్ పద్ధతులు, మార్కెటింగ్ అవకాశాలపై విస్తృతంగా శిక్షణ అందించారు.శిక్షణలో భాగంగా 21 రోజుల పాటు ఇన్క్యుబేషన్ ప్రక్రియ నిర్వహించగా, 25వ రోజున ఓస్టర్ పుట్టగొడుగుల హార్వెస్టింగ్ విజయవంతంగా జరిగింది. శిక్షణార్థులే స్వయంగా పుట్టగొడుగులను సాగు చేసి, వాటిని చేతికందించడం ఈ శిక్షణ యొక్క ప్రధాన ఆకర్షణగా నిలిచింది.ఈ సందర్భంగా డైరెక్టర్ బి. అనిల్ కుమార్ మాట్లాడుతూ, వనపర్తి జిల్లాలోని గ్రామీణ యువతీ యువకులు స్వయం ఉపాధి దిశగా ముందుకు సాగేందుకు RSETI ద్వారా పలు ఉపాధి కేంద్రిత శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.గ్రామీణ యువత, మహిళలు, నిరుద్యోగులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. భవిష్యత్తులో మరిన్ని స్వయం ఉపాధి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.



## వాలీబాల్ లో వికాస్ హైస్కూల్ కు తృతీయ బహుమతి

**హైదరాబాద్, ఫిబ్రవరి 04, (సిటీ టైమ్స్):**

చీఫ్ మినిస్టర్ కప్ టోర్నమెంట్ 2026 లో భాగంగా నిర్వహించిన వాలీబాల్ పోటీల్లో వికాస్ హైస్కూల్ విద్యార్థులు తృతీయ బహుమతిని గెల్చుకున్నారు. సైదాబాద్ మండల తహసీల్దార్ శ్రీదేవి, సైదాబాద్ డిప్యూటీ ఈఓ సుకన్య పాల్గొని క్రీడా పోటీల్లో విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా విజేతలైన విద్యార్థులను వికాస్ స్కూల్ కరస్పాండెంట్ విజయలక్ష్మి, చంద్రశేఖర్ లు అభినందించారు. వాలీబాల్ టీమ్ విద్యార్థులు మహ్మద్ నవాజ్ అలి కెప్టెన్, మహ్మద్ ఆసిఫ్ అహ్మద్ వైస్ కెప్టెన్, మహ్మద్ సాదఖాన్, మహ్మద్ అయాన్. మహ్మద్ రేహాన్ ఆలి, మహ్మద్ ఫహాద్ ఆలి, మహమ్మద్ ముజమ్మిల్ తదితరులు క్రీడా పోటీల్లో పాల్గొన్నారు.



# రామచంద్రాపురం డివిజన్ లో రూ.40.70 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు



హైదరాబాద్,ఫిబ్రవరి04,(సిటీ టైమ్స్):

రామచంద్రాపురం డివిజన్‌లో మొత్తం రూ.40.70 కోట్ల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజి రెడ్డి లు బుధవారం శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. మొదట శ్రీనివాస్‌నగర్‌లో కమ్యూనిటీ హాల్, రామచంద్రాపురంలో సీసీ రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, డివిజన్ అభివృద్ధికి నూతన నిధులు మంజూరైన పనులకు శంకుస్థాపనలు చేశారు. అదేవిధంగా శ్రీనివాస్‌నగర్‌లో హిందూ స్మశానవాటిక, గాంధీ బాలవిహార్ పార్క్, ఓల్డ్ రామచంద్రాపురంలో మీట్ మార్కెట్, రాయసముద్రం చెరువు సుందరీకరణ, చెరువులో మురికినీటి మళ్లింపు పనులు, పలు కాలనీల్లో సీసీ రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, ఓపెన్ డ్రెయిన్లు, కమ్యూనిటీ హాళ్లు, మహిళా సమాఖ్య భవనం, థీమ్ పార్క్ వంటి అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ అభివృద్ధి కార్యక్రమాల ద్వారా రామచంద్రాపురం డివిజన్‌లో మౌలిక సదుపాయాలు గణనీయంగా మెరుగుపడతాయని ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు.కార్యక్రమంలో కార్పొరేటర్లు పుష్ప నాగేష్, సింధు ఆదర్శ్ రెడ్డి, జోనల్ కమిషనర్ హేమంత్ , అధికారులు పాల్గొన్నారు.

# సైబర్ సెక్యూరిటీ కోర్సులకు ఆన్‌లైన్ శిక్షణ

**- తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అభ్యర్థుల నుంచి దరఖాస్తుల స్వీకరణ**

హైదరాబాద్, ఫిబ్రవరి 04, (సిటీ టైమ్స్):

భారతదేశం మరియు విదేశాలలో బలమైన కెరీర్ అవకాశాలను అందించే సైబర్ సెక్యూరిటీ మరియు ఎథికల్ హ్యాకింగ్‌లో ఆన్‌లైన్ శిక్షణా కార్యక్రమాల కోసం నేషనల్ అకాడమీ ఆఫ్ సైబర్ సెక్యూరిటీ తెలంగాణ అంతటా దరఖాస్తులను ఆహ్వానించిందని నేషనల్ అకాడమీ ఆఫ్ సైబర్ సెక్యూరిటీ డైరెక్టర్ విమల రెడ్డి తెలిపారు. ఇంటర్మీడియట్, డిగ్రీ, పోస్ట్ గ్రాడ్యుయేట్, పాలిటెక్నిక్ డిప్లొమా మరియు ఇంజనీరింగ్ పూర్తి చేసిన లేదా చదువుతున్న విద్యార్థులకు, అలాగే సాఫ్ట్‌వేర్, ఐటీ, బ్యాంకింగ్, ఫైనాన్స్, హెల్త్‌కేర్, డిఫెన్స్, పోలీస్ డిపార్ట్‌మెంట్, రిటైల్, ఈ-కామర్స్ మరియు విద్య వంటి రంగాల నుండి పనిచేసే నిపుణులకు ఈ కోర్సులు అందుబాటులో ఉన్నాయని ఆమె పేర్కొన్నారు. సైబర్ సెక్యూరిటీ ఆఫీసర్, డిప్లొమా ఇన్ సైబర్ సెక్యూరిటీ అండ్ ఎథికల్ హ్యాకింగ్, పీజీ డిప్లొమా ఇన్ సైబర్ సెక్యూరిటీ అండ్ ఎథికల్ హ్యాకింగ్ మరియు మాస్టర్ ప్రోగ్రామ్ ఇన్ సైబర్ సెక్యూరిటీ అండ్ ఎథికల్ హ్యాకింగ్ వంటి కార్యక్రమాలను అకాడమీ అందిస్తోంది. శిక్షణ వ్యవధి ఐదు నుండి పది నెలల వరకు ఉంటుంది. మరియు విజయవంతమైన అభ్యర్థులకు కేంద్ర ప్రభుత్వ సంస్థ ఆధ్వర్యంలో జారీ చేయబడిన సర్టిఫికెట్లు ప్రదానం చేయబడతాయని ఆమె తెలిపారు.ఈ కోర్సులు పూర్తి చేసే అభ్యర్థులకు సైబర్ సెక్యూరిటీ ఆఫీసర్లు, ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ ఆఫీసర్లు, ఇన్ఫర్మేషన్ అనలిస్ట్‌లు, పెనెట్రేషన్ టెస్టర్లు, సెక్యూరిటీ ఆర్కిటెక్ట్‌లు, ఐటీ సెక్యూరిటీ ఇంజనీర్లు, సెక్యూరిటీ సిస్టమ్స్ అడ్మినిస్ట్రేటర్లు మరియు ట్రైనర్‌లుగా వివిధ పరిశ్రమలలో విస్తృత ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని విమల రెడ్డి అన్నారు.

ఆసక్తిగల అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. వివరాలు మరియు రిజిస్ట్రేషన్ కోసం: ఫోన్ 7893141797లో సంప్రదించాలని కోరారు.



# సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసిన డిసి అర్బి డిఎస్పీ బాలాజీ నాయక్





**- అమరచింత మండల కేంద్రంలో భద్రతా పరిస్థితులపై ఆరా...**
**- ఎన్నికల శాంతికి భంగపరిచే ప్రయత్నాలు ఏవైనా కఠిన చర్యలు తప్పవు...**
**- సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పై ప్రత్యేక దృష్టి :**

వనపర్తి క్రైమ్ సిటీ టైమ్స్ ఫిబ్రవరి 04

మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో ఆత్మకూరు, అమరచింత మున్సిపాలిటీ ల పరిధిలోని,పాఠశాల ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను వనపర్తి డిసిఆర్బీ డిఎస్పీ శ్రీ బాలాజీ విస్తృతంగా పరిశీలించారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, సజావుగా, పారదర్శకంగా నిర్వహించడమే లక్ష్యంగా ఈ పరిశీలన చేపట్టినట్లు తెలిపారు.ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల వద్ద చేపట్టనున్న భద్రతా ఏర్పాట్లపై ఆత్మకూరు సీఐ శివకుమార్,ఆత్మకూరు ఎస్సై, జయన్న అమరచింత ఎస్సై, స్వాతి గార్లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ రోజున ఓటర్లు ఎలాంటి భయం లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. అలాగే పోలింగ్ సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వర్తించాలని, ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

పోలింగ్ రోజున పోలింగ్ కేంద్రాల పరిధిలో 100 మీటర్ల నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని, ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ప్రజలు తప్పనిసరిగా పాటించేలా చర్యలు తీసుకోవాలని డిఎస్పీ గారు స్పష్టం చేశారు. ఎలాంటి ప్రలోభాలు, గుంపులుగా చేరడం, అనుమానాస్పద కదలికలు జరగకుండా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని తెలిపారు.

అదేవిధంగా అమరచింత జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాన్ని కూడా పరిశీలించారు. కౌంటింగ్ ప్రక్రియ సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా పూర్తి అప్రమత్తతతో విధులు నిర్వర్తించాలని, భద్రతా చర్యలను మరింత పటిష్టంగా అమలు చేయాలని సంబంధిత అధికారులకుఆదేశించారు.అమరచింత ఆత్మకూరు ఖానాపూర్‌లో ఏర్పాటు చేసిన ఎస్ఎస్టీ చెక్‌పోస్ట్‌ను తనిఖీ చేసిన డిఎస్పీ గారు, అక్కడ విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి అప్రమత్తంగా తనిఖీలు చేపట్టాలని సూచించారు. ప్రజలకు అవగాహన కల్పిస్తూ రూ.50,000/కంటే ఎక్కువ నగదు తరలించాలంటే తప్పనిసరిగా సరైన ఆధారాలు చూపించాలని, లేనిపక్షంలో నగదు సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆత్మకూరు సీఐ శివకుమార్, ఆత్మకూరు ఎస్సై,జయన్న,అమరచింత ఎస్సై స్వాతి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# బిజెపి కౌన్సిలర్ అభ్యర్థుల విజయం కోసం రంగం లోకి కేంద్రమంత్రి?



**- నేడే హుజురాబాద్ జమ్మికుంట ప్రాంతాలలో బండి సంజయ్ సుడిగాలి పర్యటన?**
**- మున్సిపల్ పోరును సీరియస్ గా తీసుకున్న కేంద్రమంత్రి?**

హుజురాబాద్ ఫిబ్రవరి 5
సిటీ టైమ్స్ ప్రత్యేక ప్రతినిధి

ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గంలో "పర్వాలేదు" అనే రీతిలో కొన్ని ఫలితాలను నమోదు చేసుకున్న భారతీయ జనతా పార్టీ ఈ వారంలో జరగబోయే మునిసిపల్ ఎన్నికలపై సీరియస్ గా దృష్టి పెట్టినట్లు పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. కరీంనగర్ పార్లమెంటు సభ్యులు... కేంద్ర మంత్రి బండి సంజయ్ సీనియర్ నాయకులతో...కార్యకర్తలతో పలుమార్లు సంప్రదింపులు జరిపి... కొన్ని సర్వేలను ఆధారంగా చేసుకుని హుజురాబాద్ జమ్మికుంట మునిసిపల్ పోరులో పలుకుబడి కలిగిన.. ఆర్థికంగా "ఓకే" చెప్పిన అభ్యర్థులను రంగంలోకి దించి అధికార కాంగ్రెస్ పార్టీకి... ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీకి బండి సంజయ్ సవాల్ విసిరారు. ఈ రెండు మున్సిపాలిటీలలో మెరుగైన ఫలితాలను సాధించడం ద్వారా నియోజకవర్గంలో బిజెపి బలంగా ఉన్నట్లు అధిష్టానానికి సంకేతాలు పంపించవలసిన బాధ్యత ఈ ప్రాంత కార్యకర్తలపై ఉందని టికెట్ల పంపిణీ సందర్భంగా కేంద్రమంత్రి సూచించినట్లు సమాచారం. పార్టీ పరంగా రంగంలోకి దిగిన అభ్యర్థుల విజయం కోసం టికెట్లు లభించని వారితోపాటు... పార్టీలో ప్రస్తుతం పని చేస్తున్న క్రియాశీలక సభ్యులు.. సీనియర్ నాయకులు... మాజీ ప్రజా ప్రతినిధులు బరిలో ఉన్న బిజెపి కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించవలసిన బాధ్యత ఉందని బండి ఇప్పటికే ఆదేశాలు జారీ చేసినట్లు తెలిసింది. గ్రూపులకు... గొడవలకు ఇది తగిన సమయం కాదని... ప్రత్యర్థులను పరాజయం చేసిన తర్వాత అన్ని విషయాలను చర్చించుకోవడానికి తాను చొరవ చొరవ తీసుకుంటానని బి ఫామ్స్ అందజేత సందర్భంగా బండి సంజయ్ పేర్కొన్నట్లు సమాచారం. టికెట్లు లభించిన వారికి భవిష్యత్తులో మంచి అవకాశం లభించడానికి తాను చెరువు తీసుకుంటానని ఇప్పటికే కేంద్రమంత్రి హామీ ఇచ్చినట్లు పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి.

**నేడే హుజురాబాద్ ప్రాంతంలో బండి సుడిగాలి పర్యటన?**

**హుజురాబాద్ జమ్మికుంట మున్సిపల్ పరిధిలో భారతీయ జనతా పార్టీ తరపున కౌన్సిలర్లుగా రంగంలో ఉన్న వారికి పద్ధతిగా ప్రచారం కొనసాగించడం కోసం కేంద్ర మంత్రి బండి సంజయ్ గురువారం హుజూరాబాద్ జమ్మికుంట ఈ రెండు మండల కేంద్రాలలో సుడిగాలి పర్యటన చేయనున్నారని ఉమ్మడి కరీంనగర్ జిల్లా బిజెపి సీనియర్ నాయకుడు గంగిశెట్టి రాజు వెల్లడించారు. రెండు రోజుల క్రితమే కేంద్ర మంత్రి కార్యాలయం నుండి ఆదేశాలు రావడంతో హుజురాబాద్ ప్రాంత బిజెపి శ్రేణులు జమ్మికుంట హుజరాబాద్ మీటింగ్ లను సక్సెస్ చేయడం కోసం కృషి చేసే పనిలో నిమగ్నమయ్యారు. కేంద్రమంత్రి తన పర్యటన సందర్భంగా హుజురాబాద్ పట్టణంలో.. జమ్మికుంట పట్టణంలో పెద్ద ఎత్తున జరిగే "కార్నర్" షోలలో పాల్గొని భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ ప్రజలను అభ్యర్థించబోతున్నట్లు బిజెపి ఉమ్మడి కరీంనగర్ జిల్లా సీనియర్ నేత గంగిశెట్టి రాజు బుధవారం రాత్రి మీడియాకు తెలిపారు. జమ్మికుంట హుజురాబాద్ మునిసిపాలిటీలకు వరుసగా రెండు పర్యాయాలు జరిగిన ఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీకి మెజారిటీ ఇచ్చినప్పటికీ ఈ రెండు పట్టణాలలో ఆశించిన ప్రగతి జరగలేదని... అందువల్ల ఒక పర్యాయం బిజెపి నుండి పోటీ చేస్తున్న కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించినట్లయితే జమ్మికుంట హుజురాబాద్ మునిసిపాలిటీలను ఆదర్శవంతమైన మునిసిపాలిటీలుగా తీర్చిదిద్దే బాధ్యత తాను తీసుకుంటానని... కేంద్ర నుండి మరిన్ని నిధులను హుజురాబాద్ నియోజకవర్గ అభివృద్ధి కోసం తీసుకువస్తానని గురువారం నాటి పర్యటన సందర్భంగా ప్రచారం ఉంది కేంద్రభాద్ర బండి సంజయ్ ఈ ప్రాంత ప్రజలకు హామీ ఇచ్చే అవకాశం ఉందని ఆ పార్టీ సీనియర్ నేత గంగిశెట్టి రాజు అభిప్రాయపడ్డారు.**

# చెన్ మెన్ నీడలో అక్రమాల రాజ్యం..


**- అక్రమ కట్టడాలకు నాగారం అడ్డాగా మారిందా.?..**
**- టౌన్ ప్లానింగ్ చెన్ మెన్ శ్రీనివాస్‌పై తీవ్ర ఆరోపణలు..**
**- అనుమతులు లేకుండా బహిరంగ నిర్మాణాలు..**
**- ఒక్క నోటీసు లేదు.. ఒక్క కూల్చివేత లేదు..**
**- పర్యవేక్షణ స్థానంలో వసూళ్లేనా.?..**
**- చర్యల కోసం ప్రజల డిమాండ్.. లేకపోతే ఉద్యమ హెచ్చరిక..**

నాగారం ఫిబ్రవరి 04, (సిటీ టైమ్స్ ):

ఘట్కేసర్ సర్కిల్, నాగారం డివిజన్ లో ప్రస్తుతం అక్రమ నిర్మాణాలకు స్వర్గధామంగా మారిందా.? అనే ప్రశ్నలు ప్రజల్లో తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి..అనుమతులు లేకుండా, నిబంధనలను తుంగలో తొక్కుతూ జరుగుతున్న అక్రమ కట్టడాలపై టౌన్ ప్లానింగ్ విభాగం పూర్తిగా చేతులు ఎత్తేసిందన్న ఆరోపణలు రోజు రోజుకీ బలపడుతున్నాయి..ఈ అక్రమాల వెనుక కీలకంగా వినిపిస్తున్న టౌన్ ప్లానింగ్ విభాగంలో పని చేస్తున్న చెన్ మెన్ శ్రీనివాస్ పేరు, అక్రమ నిర్మాణాలు జరుగుతున్న ప్రాంతాలన్నీ చెన్ మెన్ పరిధిలోనే ఉన్నప్పటికీ, ఇప్పటి వరకు ఒక్క నోటీసు లేదు, ఒక్క కూల్చివేత లేదు,ఒక్క హెచ్చరిక లేదు. మరి ఈ అక్రమాలకు అడ్డుకట్ట ఎందుకు పడటం లేదు.? అని స్థానికులు నిలదీస్తున్నారు..ప్రస్తుతం సత్యనారాయణ కాలనీ ప్రధాన రహదారిలో, కేఎఫ్సీ పక్కన అనుమతులు లేకుండా బహిరంగంగా సాగుతున్న అక్రమ కమర్షియల్ షెడ్ నిర్మాణమే దీనికి నిదర్శనమని ప్రజలు ఆరోపిస్తున్నారు.. ఈ నిర్మాణం జరుగుతున్న విషయం టౌన్ ప్లానింగ్ అధికారులకు తెలియదా.? లేక తెలిసే కళ్ళకు గంతలు కట్టుకొని మౌనం పాటిస్తున్నారా.? అనే అనుమానాలు ప్రజల్లో చెలరేగుతున్నాయి..చట్టాల ప్రకారం అక్రమ నిర్మాణం జరుగుతున్న చోటుకు వెళ్లి పర్యవేక్షణ చేసి వెంటనే టౌన్ ప్లానింగ్ టిపిఓ, టిపిఎస్, లేదా ఏసిపి అధికారులకు తెలిజేయాల్సిన బాధ్యత చెన్ మెన్‌దే. కానీ శ్రీనివాస్, మాత్రం అక్కడికి వెళ్లి పర్యవేక్షణ కోసం కాదు, వసూళ్ల కోసమే వెళ్తున్నాడన్న ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి..

పర్యవేక్షణ చేయాల్సిన వ్యక్తే అక్రమాలకు రక్షకుడిగా మారుతున్నాడా.? అనే సందేహాలు ప్రజలను కలవరపెడుతున్నాయి..నాగారం డివిజన్‌లో నిబంధనలు, చట్టాలు కేవలం పుస్తకాలకే పరిమితమయ్యాయా.?అధికారుల నిర్లక్ష్యంతో అక్రమ నిర్మాణాల యజమానులే రాజులయ్యారా.? అన్న ప్రశ్నలు జనంలో మారుమోగుతున్నాయి.. మాకెందుకులే, మనకు వాటాలు వస్తే చాలు అన్నట్టుగా టౌన్ ప్లానింగ్ పైఅధికారుల వ్యవహారం సాగుతోందన్న ఆరోపణలు మరింత గట్టిగా వినిపిస్తున్నాయి.. ఇంత జరుగుతున్నా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించకపోవడం, చెన్ మెన్ శ్రీనివాస్‌పై వస్తున్న ఆరోపణలపై ఇప్పటికీ విచారణ ప్రారంభించకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోంది.. అధికారుల మౌనమే అక్రమాలకు బలం ఇస్తోందని స్థానికులు ఆరోపిస్తున్నారు..నాగారం డివిజన్‌లో అక్రమ నిర్మాణాలపై తక్షణమే సమగ్ర విచారణ చేపట్టి, చెన్ మెన్ శ్రీనివాస్, పాత్రపై స్పష్టత తీసుకురావాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. లేకపోతే ప్రజా ఉద్యమాలకు సిద్ధమవుతామని హెచ్చరిస్తున్నారు..



# ఆశాల దేశవ్యాప్త గర్జన..



- ఫిబ్రవరి 12న ఆశాల దేశవ్యాప్త సమ్మె..
- శాశ్వత హోదా..రూ.26వేల వేతనం డిమాండ్..

**- కేంద్ర విధానాలకు సీఐటీయూ నిరసన..**

**కీసర ఫిబ్రవరి 4, (సిటీ టైమ్స్):**

ఫిబ్రవరి 12న జరగనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను ఆశా కార్మికులందరూ పాల్గొని విజయవంతం చేయాలని కీసర ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) పిలుపునిచ్చింది.. ఈ సందర్భంగా కీసర, ప్రభుత్వ ఆసుపత్రిలో ఆశా వర్కర్స్ యూనియన్ సమ్మె నోటీసును సంబంధిత వైద్య అధికారులకు అందజేశారు.. అనంతరం నిర్వహించిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ,కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు కార్మిక నియమావళులను అమల్లోకి తీసుకురావడం కార్మిక హక్కులను హరించడమేనని విమర్శించారు.. 2025 నవంబర్ 21న జారీ చేసిన ఉత్తర్వులను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.. విద్యుత్ సవరణ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని, పేదలకు ఉపాధి హామీ కల్పిస్తున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని కోరారు..కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆర్థిక, పారిశ్రామిక విధానాల వల్ల కార్మిక వర్గం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోందని ఆరోపించారు.. ఈ పరిస్థితుల నేపథ్యంలో జాతీయ కార్మిక సంఘాల పిలుపు మేరకు ఫిబ్రవరి 12న ఒక్కరోజు దేశవ్యాప్త సమ్మె నిర్వహిస్తున్నట్లు తెలిపారు..ఆశా వర్కర్లను స్వచ్ఛంద సేవకులుగా కాకుండా శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలి అని డిమాండ్ చేశారు. 45, 46వ భారత కార్మిక సదస్సు సిఫార్సులను అమలు చేయాలని, పథక కార్మికుల కోసం ప్రత్యేక వేతన కమిషన్ ఏర్పాటు చేయాలని కోరారు..శాశ్వత హోదా కల్పించే వరకు ఆశా వర్కర్లకు నెలకు కనీసం రూ.26,000 వేతనం ఇవ్వాలని, పని గంటలను ఎనిమిది గంటలకు పరిమితం చేసి పనిభారాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు..ఆశా వర్కర్లు మరియు వారి కుటుంబాలకు వైద్య సదుపాయాలు కల్పించి ఆరోగ్య కార్డులు జారీ చేయాలని కోరారు..ఆశా వర్కర్లు ఎదుర్కొంటున్న అన్ని సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ,ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో ఆశా వర్కర్లందరూ పాల్గొనాలని యూనియన్ నాయకులు పిలుపునిచ్చారు..ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..





## కెసిఆర్ అధికారం కోల్పోవడం అభివృద్ధి కి శాపంగా మారింది

**- కనురెప్పపాటు లేని కరెంట్ కోతలు**

**- కోటి ఎకరాల సాగు నీళ్లు కెసిఆర్ పాలనకు నిదర్శనం**

**- మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి**

**మాజీ శాసన మండలి చైర్మన్ స్వామి గౌడ్**

**వనపర్తి సిటీ టైమ్స్ ఫిబ్రవరి 04**

మున్సిపల్ ఎన్నికల సందర్భంగా చందాపూర్,అంబేద్కర్ చౌరస్తా ""కార్నర్""మీటింగులో పాల్గొని బిఆర్ఎస్ 6,7,8,22,23,24,25,26,33 వార్డుల అభ్యర్థులు కవితా నాయక్ ,ఎస్.పద్మ,శంకరమ్మ,అరుణ,శ్రీకర్ గౌడ్,శిరీష గౌడ్,రామకృష్ణ,శ్రీనివాసులు,అలేఖ్య తిరుమల్ తరపున ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి,స్వామి గౌడ్ మాట్లాడుతూ జిల్లా తెచ్చి ఉపాధి అవకాశాలు పెంచామని ,సమీకృత మార్కెట్ సముదాయం,టౌన్ హాల్,పాలిటెక్నిక్ దురస్తూ,తాళ్ళ చెరువు దురస్తూ,24గంటల మంచినీరు ,పార్కుల సుందరీకరణ వంటి అభివృద్ధి పనులు పూర్తి చేశామని అన్నారు

మాయమాటలతో మభ్యపెట్టి అధికారంలోకి వచ్చి రెండేళ్లలో సాధించింది ఏమి లేదని కెసిఆర్ ముఖ్యమంత్రి కావాలంటే మున్సిపల్ ఎన్నికల విజయం నాంది కావాలని పిలుపు ఇచ్చారు. ప్రజలు బిఆర్ఎస్ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు





## హామీల వర్షం...అమల్లో శూన్యం



**- బీజేపీ–కాంగ్రెస్ పార్టీలకు ఓటుతో గుణపాఠం చెప్పాలి**

**- పట్టణాల అభివృద్ధి నా బాధ్యత**

**- హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**

**హుజురాబాద్ ఫిబ్రవరి 5**

**సిటీ టైమ్స్ ప్రత్యేక ప్రతినిధి**

ఎన్నికల ముందు ప్రజలకు అడ్డగోలుగా హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క హామీ కూడా అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను తీవ్రంగా మోసం చేసిందని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. ప్రజలకు 420 హామీలు ఇచ్చి, 420లా వ్యవహరిస్తున్న వ్యక్తి రేవంత్ రెడ్డి అని ఆయన ఘాటు వ్యాఖ్యలు చేశారు.

మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా హుజురాబాద్ నియోజకవర్గంలోని హుజురాబాద్, జమ్మికుంట పట్టణాలు, కొత్తపల్లి, ధర్మారం, రామన్నపల్లి వార్డుల్లో నిర్వహించిన కార్నర్ మీటింగ్స్‌లో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడారు.

అసాధ్యమైన, అమలుకాని హామీలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, కాంగ్రెస్ పాలన ప్రారంభమైన నాటి నుంచి రాష్ట్ర ప్రజలకు కష్టాలే మిగిలాయని విమర్శించారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రైతుబంధు, రైతు బీమా, ఉచిత విద్యుత్ వంటి సంక్షేమ పథకాలతో రైతును రాజుగా చేసి, తెలంగాణను అభివృద్ధి దిశగా నడిపించారని గుర్తు చేశారు. దేశానికి అన్నం పెట్టే స్థాయిలో తెలంగాణ రైతాంగాన్ని బలోపేతం చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని అన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బీఆర్ఎస్ హయాంలో అమలులో ఉన్న సంక్షేమ పథకాలన్నింటినీ నిలిపివేసి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తోందని ఆరోపించారు.

ప్రస్తుతం కొనసాగుతున్న పథకాలన్నీ బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టినవేనని స్పష్టం చేశారు.

కళ్యాణ్ లక్ష్మి పథకంలో రూ.1,16,000తో పాటు తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చి రెండేళ్లు గడిచినా అమలు చేయలేదని విమర్శించారు.

కాంగ్రెస్ పాలనలో యూరియా కోసం కూడా రైతులు క్యూలైన్లలో నిలబడాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.

మహిళలకు నెలకు రూ.2,500, గ్యాస్ సిలిండర్‌పై రూ.500 సబ్సిడీ, వికలాంగులకు రూ.6,000, వృద్ధులకు రూ.4,000 ఇస్తామని చెప్పి ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

పట్టణాల్లో బీఆర్ఎస్ మద్దతుతో కౌన్సిలర్లను గెలిపిస్తే, మిగిలి ఉన్న అన్ని అభివృద్ధి పనులను పూర్తి చేయడం తన బాధ్యతగా తీసుకుంటానని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



## 11వ వార్డు అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం



**- అభ్యర్థి నందిపేట తులసి తిరుపతయ్య యాదవ్**

**వనపర్తి సిటీ టైమ్స్ ఫిబ్రవరి 04**

వనపర్తి మున్సిపాలిటీలోని 11వ వార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నందిపేట తులసి తిరుపతయ్య యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన వార్డులో పర్యటిస్తూ, చేతి గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. గత 25 సంవత్సరాలుగా ఇదే కాలనీలో నివసిస్తున్న తనకు స్థానిక సమస్యలపై పూర్తి అవగాహన ఉందని, ఎమ్మెల్యే మెగా రెడ్డితో ఉన్న ప్రత్యేక అనుబంధం వార్డు అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు. ఎమ్మెల్యే మెగా రెడ్డి, డిసిసి అధ్యక్షులు శివసేన రెడ్డి మరియు ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ చిన్నారెడ్డిల సహకారంతో వార్డులో పెండింగ్‌లో ఉన్న డ్రైనేజీ, సి.సి. రోడ్లు, మరియు మంచినీటి సమస్యలను సత్వరమే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. తనను ఆశీర్వదించి గెలిపిస్తే నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేస్తానని తిరుపతయ్య యాదవ్ ఈ సందర్భంగా వార్డు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## విద్యుత్ కనెక్షన్ల జారీలో కీలక మార్పులు

**- కొత్త కనెక్షన్లకు ఫిక్స్డ్ ఛార్జీలను మాత్రమే వసూలు**

**- ఛార్జీలను 1 కిలోవాట్ వరకు రూ.500**

**1 నుంచి 5 కిలోవాట్ల వరకు: రూ.500 +**

**హైదరాబాద్, సిటీ టైమ్స్**

తెలంగాణలో కొత్త విద్యుత్ కనెక్షన్ల జారీ విధానంలో కీలక మార్పులు చోటుచేసుకోనున్నాయి. రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి ఈ మేరకు కొత్త మార్గదర్శకాలను జారీ చేసింది. ఈ మార్పులు గురువారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా అమల్లోకి రానున్నాయి. ఇప్పటివరకు కొత్త విద్యుత్ కనెక్షన్ల కోసం డిస్కమ్స్ స్తంభాలు, లైన్ల దూరాన్ని ఆధారంగా చేసుకుని వినియోగదారుల నుంచి వివిధ రకాల ఛార్జీలు వసూలు చేసేవి. దీంతో ఒక్కో ప్రాంతంలో ఒక్కో రకమైన ఫీజులు విధించేవారు. ఈ విధానానికి ముగింపు పలుకుతూ.. ఇకపై కొత్త కనెక్షన్లకు ఫిక్స్డ్ ఛార్జీలను మాత్రమే వసూలు చేయాలని విద్యుత్ నియంత్రణ మండలి నిర్ణయించింది. కొత్త మార్గదర్శకాల ప్రకారం గృహ వినియోగదారుల కోసం ఛార్జీలను 1 కిలోవాట్ వరకు రూ.500, 1 నుంచి 5 కిలోవాట్ల వరకు: రూ.500 + ప్రతి అదనపు కిలోవాట్‌కు రూ.600 లా నిర్ణయించారు. అంటే వినియోగదారులు ఇకపై దూరం, స్తంభాలు, లైన్ల పేరుతో అదనపు భారాన్ని భరించాల్సిన అవసరం ఉండదు. రేపటి నుండి రాష్ట్రవ్యాప్తంగా ఒకే విధమైన ఫీజు విధానం అమలులోకి రానుంది.

## రేవంత్ రెడ్డి బినామీ కంపెనీకి వేల కోట్లు మళ్లిస్తున్నారు

**హైదరాబాద్, సిటీ టైమ్స్**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వేల కోట్ల ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేసి తన బినామీ కంపెనీకి మళ్లిస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. కేఎల్ఎస్ఆర్ కంపెనీ అవినీతి బాగోతం బయటకు వచ్చిందని, అందుకే సీఎం రేవంత్ రెడ్డి హడావుడి చేస్తున్నారని విమర్శించారు. కేఎల్ఎస్ఆర్ మొదటి నుండి రేవంత్ రెడ్డికి బినామీ కంపెనీగా పనిచేస్తుందని, ముఖ్యమంత్రికి ఆ సంస్థకు మధ్య ఉన్న సంబంధాలు అందరికీ తెలిసినవని కేటీఆర్ నొక్కిచెప్పారు.

దివాలా తీసిన కంపెనీలో పెద్ద ఎత్తున ఆర్థిక లావాదేవీలు కొనసాగుతున్నాయని కేటీఆర్ అన్నారు. ఈ కంపెనీకి కాంట్రాక్టులు ఎందుకు ఇచ్చారని సుప్రీంకోర్టు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు ఇచ్చిందన్నారు. కంపెనీ అవకతవకలపై దర్యాప్తు సంస్థలతో విచారణ చేయించాలని జనవరి 23న సుప్రీం కోర్టు ఆదేశించిందని తెలిపారు.

తన బినామీ కార్యకలాపాలు బహిర్గతమవుతాయనే భయంతో రేవంత్ రెడ్డి దావోస్ నుండి ఒక రాజకీయ నాటకాన్ని నడిపించారని, ప్రజలను మళ్లించడానికి ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటు ముసుగులో దీనిని నిర్వహించారని కేటీఆర్ అన్నారు. దివాలా తీసిన సంస్థ అన్ని కార్యకలాపాలను నిలిపివేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. కంపెనీని బ్లాక్‌లిస్ట్‌లో ఉంచాలని, అర్హత లేకుండా పొందిన అన్ని ఒప్పందాలను రద్దు చేయాలని కోరారు.

2018లో కేఎల్ఎస్ఆర్ పై ఐటీ దాడులు జరిగాయని కేటీఆర్ అన్నారు. 2023లో కంపనీ దివాలా తీసిందన్నారు. పెద్ద భూములను స్వాధీనం చేసుకోవడానికి కేఎల్ఎస్ఆర్ ద్వారా నిధులు మళ్లించబడ్డాయని, ఏజెన్సీలు గతంలో తమ దర్యాప్తులో ఆధారాలను స్వాధీనం చేసుకున్నాయని ఆయన పునరుద్ఘాటించారు. దివాలా తీసినప్పటికీ కేఎల్ఎస్ఆర్ ప్రస్తుత ప్రభుత్వం దాదాపు రూ.6,000 కోట్ల విలువైన ప్రభుత్వ ప్రాజెక్టులను పొందిందని కేటీఆర్ ఆరోపించారు. వీటిలో పథకం, జల్ జీవన్ మిషన్, యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్, తెలంగాణ నీటిపారుదల ప్రాజెక్టులు, రోడ్డు అభివృద్ధి ప్రాజెక్టులకు సంబంధించిన పనులు ఉన్నాయన్నారు.

'ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న కంపెనీకి ఇంత పెద్ద మొత్తంలో కాంట్రాక్టులు ఎలా ఇచ్చారో ముఖ్యమంత్రి వివరించాలి. ఉద్యోగుల జీతాలు చెల్లించడానికి రూ. 15 లక్షలు కూడా లేక బ్యాంకు నుంచి అప్పు తీసుకున్నారు. ఈ కంపెనీలోకి వందల కోట్ల ట్రాన్సాక్షన్‌పై దర్యాప్తు చేయాలని, న్యాయ ప్రక్రియలను ప్రభావితం చేసే ప్రయత్నాలను పరిశీలించాలని కేంద్రం, రాష్ట్రం రెండింటినీ సుప్రీంకోర్టు ఆదేశించింది.' అని కేటీఆర్ అన్నారు.

ఈ విషయంపై సుప్రీంకోర్టు నోటీసులు కూడా జారీ చేసిందని కేటీఆర్ చెప్పారు. ఈ నోటీసుల నుండి దృష్టిని మళ్లించడానికి ఫోన్ ట్యాపింగ్ కేసు, సిట్ అంటూ తెరమీదకు తీసుకొచ్చారని తెలిపారు. దర్యాప్తు కోసం సుప్రీంకోర్టు నోటీసులను ముఖ్యమంత్రి ఎందుకు దాచిపెట్టారని కేటీఆర్ ప్రశ్నించారు.





# గాడిదకి గడ్డి సి ఆవుకు పాలు పిండుదామా..?

**- అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి ఓటేసి క్రాంతి కుమార్ ను గెలిపిద్దాం.**

**- 30 వ వార్డు ఇంటింటి ప్రచారంలో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**

**వనపర్తి బ్యూరో సిటి టైమ్స్ జనవరి 04**

అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఓటు వేసి వార్డు అభివృద్ధికి చేయూతనివ్వాలని 30 వ వార్డు ఓటర్లకు ఎమ్మెల్యే తుడిమేగా రెడ్డి పిలుపునిచ్చారు బుధవారం రాత్రి 27వ వార్డు మరియు 30 వ వార్డు లో ఎమ్మెల్యే మెగా రెడ్డి కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులకు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా వార్డులో నెలకొన్న పలు సమస్యలను వార్డు సభ్యులు ప్రస్తావించగా ఎందుకు ఎమ్మెల్యే స్పందిస్తూ గాడిదకు గడ్డి వేసి అవుకు పాలు పిండుదామా అంటూ ఓటర్లను చైతన్యపరిచారు.. 27 వార్డు అభివృద్ధి చెందాలంటే జంగిడి సరిత రవి యాదవ్. 30 వార్డు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే రాచాల క్రాంతి కుమార్ గౌడ్ లకు కేటాయించిన చేయి గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన ఓటర్లకు పిలుపునిచ్చారు కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్ కుమార్ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు సాయి చరణ్ రెడ్డి తదితరులున్నారు







# కేబుల్ టీవీ జర్నలిస్టులకు టియుడబ్ల్యుజె అండగా ఉంటుంది

**- అక్రిడిటేషన్ వచ్చే వరకు యూనియన్ పోరాటం చేస్తుంది**

**- ఆస్కాని మారుతి సాగర్**

**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 04(సిటీటైమ్స్)**

కేబుల్ టీవీ ఛానళ్లలో పనిచేస్తున్న రిపోర్టర్లకు అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేసే వరకు తమ యూనియన్ పోరాటం కొనసాగిస్తుందని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టియుడబ్ల్యుజె హెచ్ 143) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్ స్పష్టం చేశారు. బుధవారం సూరారం ప్రెస్ క్లబ్ భవనంలో కుత్బుల్లాపూర్ కమిటీ విస్తృత స్థాయి సమావేశాన్ని కుత్బుల్లాపూర్ అధ్యక్షులు సుగ్రీవుడు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి మారుతి సాగర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. గతంలో జర్నలిస్టుల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని, సుమారు 23 వేల మందికి అక్రిడిటేషన్లు ఇప్పించగలిగామని ఆయన గుర్తు చేశారు. 103 జీవో వచ్చినప్పటికీ కేబుల్ టీవీ జర్నలిస్టుల సమస్యలు ఇంకా పరిష్కారం కాలేదని, వారికి న్యాయం జరిగే వరకు యూనియన్ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కుత్బుల్లాపూర్ పరిధిలో ఎన్ని యూనియన్లు ఉన్నప్పటికీ, ప్రెస్ క్లబ్ భవనం అనేది జర్నలిస్టులందరి ఉమ్మడి ఆస్తి అని పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న భవన నిర్మాణ పనులను త్వరలోనే పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. జర్నలిస్టులందరికీ హెల్త్ కార్డులు వర్తించేలా, మెరుగైన వైద్య సదుపాయాలు అందేలా భవిష్యత్తు కార్యచరణ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర నాయకులు శివాజ్, ఉద్దందాపురం వెంకటేష్ గౌడ్, మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోలెపాక వెంకట్, కుత్బుల్లాపూర్ మాజీ అధ్యక్షులు సుధీర్ మంకాల, గౌరవ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి మాధవ రెడ్డి, కోశాధికారి ఎర్రోళ్ల బాబు, సందీప్, శివ, టెంజు కన్వీనర్ ఎర్రోళ్ల కృష్ణ, కోకన్వీనర్ ఉదయ్‌తో పాటు పలువురు యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు.



# సెకండ్ హ్యాండ్ కార్ల ముసుగులో డ్రగ్ దందా

**- ఒడిశా నుంచి హైదరాబాద్‌కు 39 కిలోల గంజాయి రవాణా**

**- లింగంపల్లి రైల్వే స్టేషన్‌లో ఇద్దరు నిందితుల అరెస్ట్**

**- రూ.19.50 లక్షల విలువైన గంజాయి స్వాధీనం**

**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 4 (సిటీటైమ్స్):**

చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో సెకండ్ హ్యాండ్ కార్ల ముసుగులో గంజాయి తరలిస్తున్న ముఠా గుట్టురట్టు చేశారు పోలీసులు.

ఈజీ మనీ కోసం సెకండ్‌హ్యాండ్ కార్ల వ్యాపారాన్ని ముసుగుగా చేసుకుని డ్రగ్ దందాకు పాల్పడుతున్న ఇద్దరు యువకుల గుట్టును సైబరాబాద్ పోలీసులు ఛేదించారు. ఒడిశా నుంచి హైదరాబాద్‌కు రైలుమార్గంలో గంజాయి తరలిస్తున్న మహారాష్ట్ర కొల్హాపూర్‌కు చెందిన శివ, రాహుల్ శరత్‌లను శేరిలింగంపల్లి ఎస్ఓటీ, చందానగర్ పోలీసులు కలిసి లింగంపల్లి రైల్వే స్టేషన్‌లో అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి ఏకంగా 39 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం.. శివ, రాహుల్ ఇద్దరూ సొంత ఊరిలో సెకండ్‌హ్యాండ్ కార్ల కొనుగోలు-అమ్మకాలు నిర్వహిస్తుండగా, త్వరగా డబ్బు సంపాదించాలనే ఆశతో గంజాయి అక్రమ రవాణాకు తెరలేపినట్లు విచారణలో వెల్లడైంది. ఈ క్రమంలో భువనేశ్వర్ వెళ్లి భారీ మొత్తానికి గంజాయి కొనుగోలు చేసిన వారు, హైదరాబాద్‌లో విక్రయించేందుకు రైలులో బయలుదేరగా, ముందస్తు సమాచారం అందుకున్న పోలీసులు అప్రమత్తమై లింగంపల్లి స్టేషన్‌లో కాపుకాసి పట్టుకున్నారు. స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ సుమారు రూ.19.50 లక్షలుగా అంచనా వేస్తున్నట్లు తెలిపారు. యువతను మత్తులో ముంచే డ్రగ్ సరఫరా ప్రయత్నాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని, ఇలాంటి అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరిస్తూ, నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు.



# ప్రాణాలతో చెలగాటమే నేరం






**- గచ్చిబౌలిలో రాంగ్ సైడ్ డ్రైవింగ్‌పై క్రిమినల్ కేసులు**

**- సైబరాబాద్ సీపీ ఆదేశాలతో గచ్చిబౌలి ట్రాఫిక్ పోలీసుల స్పెషల్ డ్రైవ్**

**- ఇందిరానగర్ జీపీఆర్ఏ టర్నింగ్, పోలీస్ స్టేషన్ పరిధిలో రాంగ్ సైడ్ వాహనాల సీజ్**


**- ఇకపై రాంగ్ సైడ్ డ్రైవింగ్‌కు జరిమానా కాదు... క్రిమినల్ కేసులే**

**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 4 (సిటీటైమ్స్):**

రోడ్లపై రాంగ్ సైడ్‌గా దూసుకెళ్లి ప్రాణాలతో చెలగాటం ఆడే నిర్లక్ష్య వాహనదారులకు సైబరాబాద్ పోలీసులు కఠిన హెచ్చరిక జారీ చేశారు. సైబరాబాద్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు గచ్చిబౌలి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం ప్రత్యేక ట్రాఫిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డ్రైవ్ నిర్వహించారు. ఇందిరా నగర్‌లోని జీపీఆర్ఏ హెడ్‌క్వార్టర్స్ టర్నింగ్, గచ్చిబౌలి లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చేపట్టిన ఈ తనిఖీల్లో ఎదురుదారి వాహనాలకు అడ్డుపడుతూ.. వేగంగా రాంగ్ సైడ్‌లో ప్రయాణిస్తూ ప్రజా భద్రతకు ముప్పుగా మారిన పలువురు వాహనదారులను ట్రాఫిక్ పోలీసులు గుర్తించారు. నిర్లక్ష్యంగా, ప్రమాదకరంగా వాహనాలు నడిపిన వారిపై రాంగ్ సైడ్ డ్రైవింగ్ కింద క్రిమినల్ కేసులు నమోదు చేసి, సంబంధిత వాహనాలను గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌కు తరలించి చట్టపరమైన చర్యలు చేపట్టారు. రాంగ్ సైడ్ డ్రైవింగ్ వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో ఇకపై ఈ తరహా ఉల్లంఘనలకు ఎలాంటి సడలింపులు ఉండవని పోలీసులు స్పష్టం చేశారు. గచ్చిబౌలి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో రాంగ్ సైడ్‌గా వాహనం నడిపిన ప్రతి ఒక్కరిపై తప్పనిసరిగా క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని, ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగించే ఈ చర్యలను సహించబోమని హెచ్చరించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం కేవలం చట్టబద్ధత మాత్రమే కాదని, సామాజిక బాధ్యత కూడా అని పేర్కొంటూ, వాహనదారులు బాధ్యతాయుతంగా నడపాలని, సాఫీ ట్రాఫిక్, రోడ్డు భద్రత కోసం ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# పని ఒత్తిడి తట్టుకోలేక.. హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ ఆత్మహత్య

**హైదరాబాద్, సిటీ టైమ్స్**



పని ఒత్తిడి తట్టుకోలేక సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ ఆత్మహత్యకు పాల్పడిన ఘటన హైదరాబాద్‌లోని మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఏపీలోని అమలాపురం ప్రాంతానికి చెందిన సతీష్ (31) గచ్చిబౌలిలోని ప్రముఖ ఐటీ సంస్థలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేస్తున్నాడు. ఏడాది క్రితం అతనికి వివాహం జరిగింది. తన సోదరుడితో కలిసి మియాపూర్‌లోని బీకే ఎన్‌క్లేవ్‌లో సతీష్ దంపతులు నివాసం ఉంటున్నారు. సతీష్ భార్య ఇటీవల సక్రాంతికి సొంతూరు వెళ్లారు. ఈ క్రమంలో తన గదిలో ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన మియాపూర్ పోలీసులు.. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. పని ఒత్తిడి తట్టుకోలేకే సతీష్ ఆత్మహత్య చేసుకున్నట్టు పోలీసులు నిర్ధారించారు.

# గౌతమీనగర్ కాలనీలో ప్రజా సమస్యలు పరిష్కరించాలి

## డిప్యూటీ కమిషనర్‌కు కసిరెడ్డి సింధూరెడ్డి ఫిర్యాదు




**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 4 (సిటీటైమ్స్):**

**మియాపూర్ సర్కిల్ చందానగర్ పరిధిలోని గౌతమీనగర్ కాలనీలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్ల సమస్యలతో పాటు పలు ప్రజా సమస్యలు తిష్ఠ వేసి ఉన్నాయని చందానగర్ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్, బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కసిరెడ్డి సింధూరెడ్డి ఆరోపించారు.**

**ఈ విషయమై బుధవారం మియాపూర్ (గతంలో సర్కిల్–21 చందానగర్) డిప్యూటీ కమిషనర్‌కు రాతపూర్వకంగా ఫిర్యాదు చేసి, గౌతమీనగర్‌లో నెలకొన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. దీనిపై డిప్యూటీ కమిషనర్ సానుకూలంగా స్పందించారని, గౌతమీనగర్ కాలనీలోని ప్రజా సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు కసిరెడ్డి సింధూరెడ్డి తెలిపారు.**






# నివారణే ఆయుధం... క్యాన్సర్‌పై అరీట్ పోరాటం

- ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం అవగాహనపై
- మైండ్‌ఫుల్ మైల్‌స్టోన్స్ సైక్లోథాన్'
- క్యాన్సర్ ప్రారంభ దశలో గుర్తింపు
- ఆరోగ్యకర జీవన విధానంపై ప్రజల్లో చైతన్యం లక్ష్యం
- సమాజం మధ్యకు వెళ్లే ఉద్యమంగా
- ప్రతి ఏడాది నిర్వహణకు అరీట్ హాస్పిటల్స్ నిర్ణయం

**హైదరాబాద్, ఫిబ్రవరి 4 (సిటీటైమ్స్):**

క్యాన్సర్‌ను జయించాలంటే ఖరీదైన చికిత్సలకంటే ముందుగా అవగాహనే ప్రధాన ఆయుధమని ప్రపంచం మరోసారి గుర్తు చేస్తున్న రోజు ఇది. ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకుని, క్యాన్సర్ నివారణ, ప్రారంభ దశలో గుర్తింపు, ఆరోగ్యకర జీవనశైలి ప్రాధాన్యతను సమాజం మధ్యకు తీసుకెళ్లే ఉద్దేశంతో అరీట్ హాస్పిటల్స్ 'మైండ్‌ఫుల్ మైల్‌స్టోన్స్ సైక్లోథాన్ - ఎడిషన్ 1'ను అధికారికంగా ప్రారంభించింది. ఆసుపత్రి గోడలకే పరిమితం కాకుండా ప్రజల జీవితాలతో నేరుగా అనుసంధానమయ్యే విధంగా క్యాన్సర్‌పై పోరాటాన్ని ఒక సామూహిక ఉద్యమంగా మలచాలన్నదే ఈ కార్యక్రమం వెనుక ఉన్న ఆలోచనగా నిర్వాహకులు స్పష్టం చేశారు. ఈ సైక్లోథాన్ ద్వారా సమకూరే నిధులన్నీ క్యాన్సర్ అవగాహన, స్క్రీనింగ్, రోగుల సహాయక కార్యక్రమాలకు వినియోగించనున్నట్లు అరీట్ హాస్పిటల్స్ వెల్లడించింది.

**అవగాహన నుంచి చర్యల దాకా**

ఈ సందర్భంగా నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో సైక్లోథాన్ పోస్టర్‌ను ఆవిష్కరించడంతో పాటు, కార్యక్రమానికి సంబంధించిన నమోదు ప్రక్రియను ప్రారంభించారు. ఫిబ్రవరి 22న ఈ సైక్లోథాన్ జరగనుండగా, ఇకపై ప్రతి ఏడాది ప్రపంచ క్యాన్సర్ దినోత్సవానికి అనుసంధానంగా దీనిని వార్షిక కార్యక్రమంగా కొనసాగించనున్నట్లు తెలిపారు. క్యాన్సర్‌పై భయాన్ని కాకుండా, బాధ్యతను పెంచేలా ప్రజల్లో చర్చ మొదలుపెట్టడమే లక్ష్యమని నిర్వాహకులు పేర్కొన్నారు.

**'యునైటెడ్ బై యూనిక్' సందేశం**

అరీట్ హాస్పిటల్స్ ఆంకాలజీ విభాగం డైరెక్టర్ డాక్టర్ విజయ్ కరణ్ రెడ్డి మాట్లాడుతూ, ప్రతి క్యాన్సర్ రోగి ప్రయాణం ప్రత్యేకమైనదైనా, క్యాన్సర్‌పై పోరాటంలో సమాజమంతా ఏకమవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ ఏడాది ప్రపంచ క్యాన్సర్ దినోత్సవ థీమ్ 'యునైటెడ్ బై యూనిక్'ను ఆచరణలోకి తీసుకువచ్చే ప్రయత్నమే ఈ సైక్లోథాన్ అని చెప్పారు. స్క్రీనింగ్, ప్రారంభ దశలో గుర్తింపు, సకాలంలో సరైన చికిత్స ద్వారా అనేక ప్రాణాలను కాపాడవచ్చన్న సత్యాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడమే తమ లక్ష్యమన్నారు. క్యాన్సర్ నుంచి కోలుకున్న వారి ధైర్యాన్ని, వారి కుటుంబాల పోరాటాన్ని సమాజం గుర్తించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు.

**సమాజ కేంద్రిత ఆరోగ్య సంరక్షణ**

అరీట్ హాస్పిటల్స్ చైర్మన్ డాక్టర్ విజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ఆరోగ్య సంరక్షణ అనేది కేవలం చికిత్స వరకు పరిమితం కాదని, అవగాహన, నివారణ, ప్రజల భాగస్వామ్యమే నిజమైన మార్పుకు మార్గమని స్పష్టం చేశారు. సైక్లోథాన్ ద్వారా ఆరోగ్యంపై బాధ్యత తీసుకునే సంస్కృతి సమాజంలో బలపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

**ప్రజల భాగస్వామ్యమే బలం**

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సినీ నటి ఐశ్వర్య రాజేష్, క్యాన్సర్ అవగాహన కార్యక్రమాలు విజయవంతం కావాలంటే ప్రజల చురుకైన భాగస్వామ్యమే కీలకమని అన్నారు. శారీరక దృఢత్వంతో పాటు ఆరోగ్యంపై చర్చను ముందుకు తీసుకెళ్లే ఇలాంటి కార్యక్రమాల్లో నగర ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

'మైండ్‌ఫుల్ మైల్‌స్టోన్స్ సైక్లోథాన్' ద్వారా నివారణాత్మక సంరక్షణ, ప్రారంభ దశలో గుర్తింపు, నిరంతర సమాజ భాగస్వామ్యం అనే మూడు మూలస్తంభాలపై క్యాన్సర్‌పై పోరాటాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు అరీట్ హాస్పిటల్స్ బలమైన పునాది వేసిందని ఆరోగ్య రంగ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. క్యాన్సర్‌పై పోరాటం ఆసుపత్రుల్లోనే కాదు... రోడ్లపై, ప్రజల మధ్యే మొదలవ్వాలన్న సందేశాన్ని ఈ కార్యక్రమం స్పష్టంగా చాటుతోంది.

# 12న దేశవ్యాప్త కార్మిక సంఘాల సమ్మె జయప్రదం చేయాలి

- సిఐటియు, ఏఐటియుసి, ఏఐసిటియు, టిఆర్ఎస్ కెవి కార్మిక సంఘాల పిలుపు

**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 4 (సిటీటైమ్స్) :**



12న దేశవ్యాప్త కార్మిక సంఘాల సమ్మె జయప్రదం చేయాలని కార్మిక వర్గాల ప్రజలకు సిఐటియు, ఏఐటియుసి, ఏఐసిటియు, టిఆర్ఎస్ కెవి కార్మిక సంఘాల పిలుపునిచ్చాయి. బుధవారం మియాపూర్ పరిధిలోని ముజఫర్ అహ్మద్ నగర్ తాండ్ర రామచంద్రయ్య స్మారక భవనం ఏ.ఐ.సి.టి.యు కార్యాలయంలో అఖిలపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 12న దేశవ్యాపిత కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరుగు సమ్మెను విజయవంతం చేయాలని విలేకరుల సమావేశం నిర్వహించారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం తెచ్చిన 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలని, విద్యుత్ సవరణ చట్టం 2025, విబి జిరామ్ జీ చట్టం, విత్తన సవరణ బిల్లు, ఎల్ఐసిలో 100శాతం విదేశీ పెట్టుబడులను అనుమతించడం లాంటి ప్రమాదకర నిర్ణయాలను ఉపసంహరించాలని, కార్మిక, ప్రజా, రైతు వ్యతిరేక విధానాలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు 2026 ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో శేర్లింగంపల్లి నియోజకవర్గ కార్మికవర్గం మొత్తం పాల్గొని జయప్రదం చేయాలని కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయి. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు పర్వతాలు, ఏ.ఐ.సి.టి.యు రాష్ట్ర అధ్యక్షులు తుడుం అనిల్ కుమార్ సి ఐ టి యు నాయకులు కొంగరి కృష్ణలు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక సంఘాలు, కార్మిక చట్టాలు లేని దేశంగా మార్చాలని, కార్మికుల్ని నిరాయుధులను చేసి పెట్టుబడిదారులు, పారిశ్రామికవేత్తలు, కార్పొరేట్లకు బంగారు పళ్ళెంలో పెట్టి బహుమానం ఇచ్చేందుకు సిద్ధమైంది. అందులో భాగంగానే వీరోచితంగా పోరాడి ప్రాణ త్యాగాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసింది. వాటి స్థానంలో 4 లేబర్ కోడ్లను 6 సం॥ల క్రితం (2019, 2020సం॥లలో) తెచ్చింది. వీటికి వ్యతిరేకంగా కార్మిక వర్గం పోరాడిన ఫలితంగా ఇంతకాలం వాటిని అమలు చేయకుండా ఆపగలిగాము. కానీ నేడు మోడీ ప్రభుత్వం లేబర్ కోడ్స్ అమలుతో కార్పొరేట్ సంస్థల సులభతర వ్యాపారానికి ద్వారాలు తెరిచింది. కార్పొరేట్ల ప్రయోజనాలు, వారి లాభాలు పెంచేందుకే 2025 నవంబర్ 21న లేబర్ కోడ్స్ అమలుకు నోటిఫికేషన్ జారీ చేసింది. 2025 శీతాకాల పార్లమెంట్ సమావేశాలు ముగిసే సమయంలో హడావుడిగా మోడీ ప్రభుత్వం లేబర్ కోడ్స్ నోటిఫై చేసింది. గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసి విబి జిరామ్ జీ స్కీమ్ను తెచ్చి రాష్ట్రాలపై ఆర్థిక భారం మోపింది. విద్యుత్ సవరణ బిల్లు2025, విత్తన సవరణ చట్టం, ఇన్సూరెన్స్ రంగంలో 100 శాతం విదేశీ పెట్టుబడులకు అనుమతి లాంటి మరిన్ని వినాశకరమైన చట్టాలను, బిల్లులను తీసుకొచ్చి శ్రమజీవులపై దాడి చేసింది. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో విస్తారంగా ఉన్న శ్రామిక వర్గాలను చావు దెబ్బ కొట్టింది. కేంద్ర ప్రభుత్వం 4 లేబర్ కోడ్ల అమలుతో 40 కోట్ల సంఘటిత, అసంఘటిత కార్మికులు, వారి కుటుంబాలు చితికిపోయ్యేలా, కార్పొరేట్లు లాభాలు ప్రోగేసుకోడానికి మార్గం సుగమం చేసింది. కార్పొరేట్ యజమానులు కార్మికుల శ్రమను, దేశ సంపదను యథేచ్ఛగా దోచుకునేందుకు, బానిసత్వంలోకి నెట్టేందుకే ఈ 4 లేబర్ కోడ్లు దోహదం చేస్తాయి. కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక, కార్పొరేట్ అనుకూల విధానాలను ఉపసంహరించుకునేలా కార్మికవర్గం ప్రతిఘటనకు పూనుకోవాలి. లేబర్ కోడ్స్ రద్దయ్యే వరకు ఐక్యంగా సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలి. సమ్మెతోనే పాలకవర్గానికి సమాధానం చెప్పాలి. 2026 ఫిబ్రవరి 12న "దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె"కు కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపులో రాష్ట్రంలో అన్ని స్థాయిల్లోని అన్ని కార్మిక సంఘాలు, వాటి అనుబంధ యూనియన్లు యావత్ కార్మికులు మరియు శేరిలింగంపల్లి లోని కార్మికులు, ఉద్యోగులు, ప్రజలు, ప్రజాతంత్రవాదులు, ప్రజా సంఘాలు ఈ సమ్మెలో పాల్గొని సంపూర్ణ మద్దతు ఇవ్వాలని కోరుతున్నాము అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు చందు యాదవ్, ఏఐసిటియు గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి కర్ర దానయ్య,టి ఆర్ ఎస్ కె.వి నాయకులు వంశీకృష్ణ, సిఐటియు నాయకులు వరుణ్ ,ఏఐసిటియు నాయకులు జి.శి వాని, కన్నా శ్రీనివాస్ ,తుకారాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవాటు చేసుకోవాలి

- క్యాన్సర్ వ్యాధిపై అవగాహనతో అప్రమత్తం కావాలి
- ఫ్రెండ్స్ వెల్ఫేర్ అధ్వర్యంలో క్యాన్సర్ వ్యాధి అవగాహన

**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 4 (సిటీటైమ్స్):**



ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవాటు చేసుకోవాలని, క్యాన్సర్ వ్యాధిపై అవగాహనతో అప్రమత్తంగా ఉండాలని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్వర్యంలో నిర్వహించిన క్యాన్సర్ వ్యాధి అవగాహన కార్యక్రమంలో డాక్టర్ మల్లిక్ సింగరాజు పిలుపునిచ్చారు. బుధవారం మియాపూర్ డివిజన్ పరిధిలో గల ఆర్బి ఆర్ కాంప్లెక్స్ 4వ బ్లాకునందు మహిళలకు క్యాన్సర్ వ్యాధిపై (వ్యాధి లక్షణాలు, రావడానికి గల కారణాలు, నివారణ చర్యలు) మొదలగు విషయాలపై అవగాహన కార్యక్రమాన్ని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిటిజన్ హాస్పిటల్ అమెరికన్ ఆంకాలజీ ఇన్స్టిట్యూటుకు చెందిన రేడియేషన్ ఆంకాలజిస్ట్ డాక్టర్ మల్లిక్ సింగరాజు విచ్చేసి ఈ సందర్భంగా మహిళలను ఉద్దేశించి ప్రసంగిస్తూ.. డబ్లుహెచ్ఓ వారు వరల్డ్ క్యాన్సర్ ఫెడరేషన్ వారు ప్రపంచ వ్యాప్తంగా క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కొరకు అనేక కార్యక్రమాలను నిర్వహిస్తుంటారు అని అన్నారు. మన శరీరంలోని కణాలు నియంత్రణ లేకుండా పెరిగిపోవడమే క్యాన్సర్ వ్యాధి అని అన్నారు. ఇది నెమ్మదిగా మొదలై లక్షణాలు కనిపించే సమయానికి తీవ్రమవుతుంది. అందుకే అవగాహన చాలా అవసరం. ప్రపంచ వ్యాప్తంగా ఈ వ్యాధి బారిన పడి లక్షలాది మంది ప్రాణాలు కోల్పోవడంతో పాటు ఆర్థిక నష్టం కూడా జరుగుతూ వుంది. ఈ వ్యాధి కేవలం ఒకరి జీవితానికే కాదు, ఒక కుటుంబానికే కాదు, మొత్తం సమాజాన్నే ప్రభావితం చేస్తున్న వ్యాధి. క్యాన్సర్ ను ముందస్తుగానే గుర్తిస్తే పూర్తిగా నయమయ్యే వ్యాధి. క్యాన్సరులో సుమారు 144 రకాలు ఉన్నాయి. తల వెంట్రుక దగ్గరనుండి కాలి గోరు వరకు ఏ భాగానికైనా ఈ వ్యాధి రావచ్చు. మగవారిలో ఓరల్ క్యాన్సర్, ఊపిరితిత్తులు, ప్రోస్టేట్, కొలొరెక్టివ్, కడుపు, లివర్ మొదలగు భాగాలలో ఈ వ్యాధి ఎక్కువగా వస్తుంది. అలాగే మహిళలు బ్రెస్ట్ క్యాన్సర్(మొమొగ్రఫి), గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ (పాప్స్మియర్), ఊపిరితిత్తులు, థైరాయిడ్ కొలొరెక్టివ్ క్యాన్సర్ వ్యాధుల బారిన ఎక్కువగా పడుతున్నారు అని అన్నారు.

**ఈ వ్యాధి లక్షణాలు:**

కారణం లేకుండా బరువు తగ్గడం, గాయాలు ఎక్కువ రోజులుగా మానకపోవడం, శరీరంలో గడ్డలు, కణితులు ఏర్పడటం, నిరంతరం దగ్గు గొంతు నొప్పి, మల, మూత్ర విసర్జనలో మార్పులు రావడం, అసాధారణ రక్తస్రావము మొదలగునవి

వ్యాధి రావడానికి గల ప్రధాన కారణాలు

పొగాకు, పొగాకు ఉత్పత్తుల వినియోగం (ధూమపానం, తంబాకు, గుట్కాలు), అధికంగా మద్యం సేవించడం, పిజ్జాలు, బర్గర్లు వంటి జంక్ ఫుడ్ తినడం, శారీరక అధిక బరువు, కనీస శారీరక శ్రమ వంటి వ్యాయామం లేకపోవడం, మహిళలు చంటి పిల్లలకు చనుబాలు ఇవ్వకపోవడం, కాలుష్యం, గాలి, నీరు, రసాయనాల వలన తమకు తెలియకుండానే ఈ వ్యాధి బారిన పడటం, పూర్వికులలో ఈ వ్యాధి బారిన పడినవారు ఉన్నట్లయితే వంశపారంపర్యంగా రావడం, అధిక తాపమున్న సూర్యకిరణాల వలన, కొన్ని వైరస్ ల ఇన్ఫెక్షన్ల వలన కూడా ఈ వ్యాధి బారిన పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి అని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు అని అన్నారు.

**నివారణ చర్యలు:**

1. ధూమపానం, మద్యపానము, పొగాకు ఉత్పత్తుల ను ఉపయోగించడం పూర్తిగా మానివేయాలి.
2. తాజా ఆకుకూరలు, సీజనల్ ఫ్రూట్స్, తృణధాన్యాలు, డ్రై ఫ్రూట్స్ వంటి వాటిని ఎక్కువగా తీసుకోవాలి .
3. పీచు పదార్థం ఎక్కువగా ఉన్న ఆహారాన్ని తీసుకోవడం.
4. కోడిగుడ్లు, చికెన్, పాలు, పాల ఉత్పత్తులు, చేపలు వినియోగించడం.
5. రెడ్ మటన్ ను మానివేయడం.
6. ప్రతిరోజు నడక, వ్యాయామం, యోగా, మెడిటేషన్ వంటి వాటిని చేయడం.
7. శరీర బరువును నియంత్రణలో ఉంచుకోవడం.
8. అవసరమైన టీకాలు వేయించుకోవడం.
9. తరచుగా వైద్య పరీక్షలు చేయించుకోవడం .
10. 40 సంవత్సరముల వయసు దాటిన స్త్రీ, పురుషులు స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలి" అని అన్నారు.

క్యాన్సర్ వ్యాధిగ్రస్తులకు ధైర్యం చెప్పి వారిలో ఆత్మస్థైర్యం నింపాలి. మొదటిదశలోనే వ్యాధి గుర్తింపబడి, చికిత్స చేయించుకొని ఆరోగ్యంగా జీవిస్తున్నవారు వేలసంఖ్యలో ఉన్నారు. ఈ వ్యాధి బారిన పడినవారు భయపడకుండా పూర్తి అవగాహనతో ధైర్యంగా ఎదుర్కోవాలి. ముందస్తు జాగ్రత్తే ఉత్తమ రక్షణ" అని అన్నారు. ఆరోగ్యమే మహా భాగ్యము కావున ప్రతి ఒక్కరూ అనారోగ్యం అనిపిస్తే అశ్రద్ధ చేయకుండా, వెంటనే వైద్యుని సంప్రదించి తగిన సూచనలు పాటించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి " అని అన్నారు. ఈ సందర్భంగా అందరిచేత "ఆరోగ్యకరమైన జీవన శైలిని అలవాటు చేసుకుందాం క్యాన్సర్ వ్యాధిపై అవగాహన పెంచుకుందాం _ మరియు పంచుకుందాం" అని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అపార్ట్‌మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు శ్రీనివాస రావు, మున్నాభాయ్ మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శ్రీమతి కస్తూరి, రఘునాధరావు, విష్ణు ప్రసాద్, శివరామ రెడ్డి హాస్పిటల్ ప్రతినిధులు శ్రీశైలం మరియు జాకీర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



## కన్నవారే శత్రువులైతే...

# పోలీసులే రక్షకులు

- పసిపిల్లలతో భిక్షాటన... తల్లిదండ్రులకే జైలు శిక్ష
- "పిల్లలు బడిలో ఉండాలి... రోడ్లపై కాదు" అంటూ సైబరాబాద్ పోలీసుల కఠిన సందేశం

**సైబరాబాద్, ఫిబ్రవరి 4 (సిటీటైమ్స్):**

డబ్బు కోసం కన్నవారే తమ పిల్లల భవిష్యత్తును తాకట్టు పెట్టే స్థాయికి దిగజారుతున్న వేళ... చిన్నారులకు చట్టమే కవచమవుతోందని సైబరాబాద్ పోలీసులు మరోసారి స్పష్టం చేశారు. ట్రాఫిక్ సిగ్నల్స్, రద్దీ జంక్షన్ల వద్ద మహాత్మా గాంధీ వేషధారణను ముసుగుగా వాడుకుంటూ పసిపిల్లలతో భిక్షాటన చేయిస్తున్న ఘటనలపై కఠినంగా స్పందించిన పోలీసులు, ఐదుగురు మైనర్ బాలలను క్షేమంగా రక్షించి, వారిని పదే పదే భిక్షాటనకు ప్రేరేపించిన తల్లిదండ్రులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి జైలుకు పంపించారు. పిల్లల ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టడం, వారి హక్కులను కాలరాయడం వంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లో సహించబోమని సైబరాబాద్ పోలీసు యంత్రాంగం స్పష్టమైన హెచ్చరిక జారీ చేసింది.

**భిక్షాటన ముసుగులో బాలల హక్కుల హననం**

సైబర్ టవర్ జంక్షన్ వద్ద ఇటీవల చిన్నారులకు రంగులు పూసి, మహాత్మా గాంధీ వేషం వేయించి భిక్షాటన చేయిస్తున్నట్లు సమాచారం అందడంతో పోలీసులు వెంటనే స్పందించారు. రద్దీ రోడ్లపై వాహనాల మధ్య చిన్నారులను నిలబెట్టడం వల్ల ప్రాణాపాయం పొంచి ఉందని గుర్తించిన పోలీసులు, బాలలను అక్కడికక్కడే రక్షించారు. డబ్బు సంపాదన కోసం కన్నవారే తమ పిల్లలను ప్రమాదంలోకి నెట్టడం అత్యంత దారుణమని అధికారులు పేర్కొన్నారు.

**తల్లిదండ్రులకైనా చట్టం తప్పదు**

పిల్లలతో భిక్షాటన చేయించడం చట్టరీత్యా నేరమని, అది తల్లిదండ్రులైనా, సంరక్షకులైనా సరే మినహాయింపు లేదని సైబరాబాద్ విమెన్ అండ్ చిల్డ్రన్ సేఫ్టీ వింగ్ డీసీపీ సృజన కరణం స్పష్టం చేశారు. రంగులు పూయడం వల్ల కలిగే శారీరక సమస్యలు, రద్దీ ప్రాంతాల్లో ఎదురయ్యే ప్రాణాపాయం పిల్లల మానసిక వికాసాన్ని తీవ్రంగా దెబ్బతీస్తాయని ఆమె హెచ్చరించారు.

**పునరావాసమే లక్ష్యం**

రక్షించిన బాలలకు బాలల సంరక్షణ సంస్థల సహకారంతో పునరావాసం కల్పించి, విద్యా అవకాశాలు అందించే చర్యలు చేపట్టామని పోలీసులు తెలిపారు. "పిల్లలు బడిలో ఉండాలి... భిక్షాటనలో కాదు" అనే నినాదంతో సైబరాబాద్ పరిధిలో ప్రత్యేక డ్రైవ్‌లు కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు.

**ప్రజలకు పోలీసుల విజ్ఞప్తి**

చిన్నారులతో భిక్షాటన చేయిస్తున్న ఘటనలు ఎక్కడైనా కనిపిస్తే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా చైల్డ్‌లైన్ 1098కు సమాచారం ఇవ్వాలని సైబరాబాద్ పోలీసులు ప్రజలను కోరారు. చిన్నారుల భవిష్యత్తు రక్షణలో సమాజం మొత్తం భాగస్వామ్యం కావాల్సిన అవసరం ఉందని వారు స్పష్టం చేశారు.

# తెలంగాణలో ఆర్ఆర్ ట్యాక్స్

## ఇచ్చిన హామీల అమలులో విఫలమైంది

**మహబూబ్‌నగర్, సిటీ టైమ్స్**

ముస్లిం ఓటు బ్యాంకు కోసం కాంగ్రెస్ నేతలు ఆరాటపడుతున్నారని భాజపా జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీబ్ విమర్శించారు. మహబూబ్‌నగర్‌లోని ఎంవీఎస్ డిగ్రీ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన విజయ సంకల్ప్ సమ్మేళనంలో ఆయన ప్రసంగించారు.

"నిజాం నిరంకుశానికి వ్యతిరేకంగా ఈ గడ్డ నుంచి పోరాడారు. హైదరాబాద్ విముక్తి కోసం సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషి చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలులో విఫలమైంది. ఎన్నికల హామీలను ప్రభుత్వం తుంగలో తొక్కింది. రైతు భరోసా, రుణమాఫీ, వ్యవసాయ కూలీలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదు. ఎస్సీలు, ఆదివాసీలు, బీసీలను ప్రభుత్వం మోసం చేసింది. అభివృద్ధి పనులు, బిల్లుల మంజూరుకు ఆర్ఆర్ ట్యాక్స్ కట్టాల్సిన దుస్థితి ఏర్పడింది. అవినీతి, కమీషన్ల ప్రభుత్వాన్ని కూకటివేళ్లతో పెకిలించాలి.అన్ని వర్గాలకు న్యాయం జరగాలంటే భాజపాను గెలిపించాలి. తెలంగాణకు సముచిత స్థాయిలో కేంద్రం నిధులు మంజూరు చేస్తోంది. రాష్ట్రంలో రైల్వేకు రూ.5,400 కోట్లకుపైగా కేటాయించింది. తెలంగాణకు మూడు హైస్పీడ్ రైల్ కారిడార్లు కేటాయించింది.

రాష్ట్రంలో రెండు పారిశ్రామిక కారిడార్ల నిర్మాణం జరుగుతోంది. ప్రపంచ వ్యాప్తంగా మోదీ ప్రభుత్వం పట్ల ఆదరణ పెరుగుతోంది. ఈయూతో ఒప్పందం చేసుకుని దేశాభివృద్ధికి కృషి చేస్తోంది. కొన్ని వర్గాలను సంతృప్తి పరచడానికి కాంగ్రెస్ నేతలు ప్రయత్నిస్తున్నారు. ముస్లిం ఓటు బ్యాంకు కోసం ఆరాటపడుతున్నారు. కాంగ్రెస్ పాలనలో బలహీనవర్గాలకు ఎలాంటి న్యాయం జరగలేదు. ఎస్సీ, ఎస్టీ సంక్షేమ పథకాల నిధుల్లో ప్రభుత్వం కోత పెడుతోంది. వక్ఫ్ బోర్డును బలోపేతం చేసేందుకు కాంగ్రెస్ సర్కారు యత్నిస్తోంది. హిందూ దేవాలయాలపై దాడులు జరుగుతున్నా నోరు మెదపట్లేదు. హిందువుల మనోభావాలు దెబ్బతీస్తూ ఆలయ భూములు ఆక్రమిస్తున్నారు. రాష్ట్రంలో సనాతన ధర్మం మీద జరుగుతున్న దాడులను సహించం'' అని నితిన్ నబీబ్ అన్నారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు లక్ష్మణ్, రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు, ఎంపీలు డీకే అరుణ, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి పలువురు భాజపా నేతలు పాల్గొన్నారు.

# మిర్చి ఆల్ టైం రికార్డు

**వరంగల్, సిటీ టైమ్స్**

ఎర్ర బంగారం ధర రోజు రోజుకి పెరుగుతుంది. వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్లో బుధవారం వండర్ హార్ట్ మిర్చి ఆల్ టైం రికార్డ్ ధర నమోదు చేసుకుంది. క్వింటాల్ 37 వేల 100 రూపాయలు పలుకడం విశేషం. గత 4 సంవత్సరాల నుంచి ఇంత పెద్ద మొత్తంలో ధరలు పలుకలేదని మార్కెట్ అధికారులు తెలిపారు. కాగా, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని పలిమెల మండలం నీలంపల్లి గ్రామానికి చెందిన ఆర్ వినోద్ 80 వండర్ హాట్ మిర్చి మార్కెట్‌కు తీసుకొచ్చారు. కీర్తన అడితి ద్వారా దీనికి ధర రూ. 37,100గా నిర్ణయించారు.



సిటీటైమ్స్
www.citytimesnews.com
epaper.citytimesdaily.com





# వాళ్లకు లావణ్య త్రిపాఠి స్ట్రాంగ్ కౌంటర్

సోషల్ మీడియాలో వ్యక్తిగత విషయాల గురించి మాట్లాడటానికి ఆసక్తి చూపని లావణ్య.. ప్రస్తుతం చేసిన పోస్ట్ వైరల్‌గా మారింది. రామ్‌చరణ్- ఉపాసన దంపతులకు ఇటీవల కవలలు జన్మించడంతో మెగా అభిమానులు సంబరాలు చేసుకున్నారు. ఈసందర్భంగా చిరంజీవి కూడా మీడియాతో మాట్లాడుతూ తన ఆనందాన్ని వ్యక్తంచేశారు. అయితే, కొందరు చిరంజీవి ప్రెస్‌మీట్‌ను తప్పుపడుతూ విమర్శలు చేశారు. ఈతరంలో కూడా వారసుడి కోసం కోరుకునేవాళ్లు ఉన్నారా.. అని ఒక వ్యక్తి పెట్టిన పోస్ట్‌కు లావణ్య స్పందించారు. స్ట్రాంగ్ కౌంటర్ ఇస్తూ పోస్ట్ పెట్టారు. “సాధారణంగా నేను ఇలాంటి పోస్ట్‌లపై స్పందించను. వాటిని అసలు పట్టించుకోను. కానీ, మీలాంటి వారి నుంచి ఇలాంటి వ్యాఖ్యలు ఊహించలేదు. మీ పోస్ట్ చాలా అభ్యంతరకరంగా ఉంది. ఆనంద క్షణాలను మీ కామెంట్స్‌తో అసహ్యంగా మార్చకండి. చిరంజీవి మా అందరితో ఎలా ఉంటారో మీకు తెలుసా.. ఆయన కుటుంబంలోని మహిళలను ముఖ్యంగా మనవరాళ్లను ఎలా చూసుకుంటారో మీకు తెలియదు. ఆయన మహిళలపై చూపే గౌరవంలో ఒక్క శాతం చూపే పురుషులు కూడా బయట తక్కువే. మీకు తెలియని విషయాల గురించి కామెంట్స్ చేయకపోవడం మంచిది” అని తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. లావణ్య స్పందించిన అనంతరం ఆ వ్యక్తి తన పోస్ట్‌ను తొలగించడం గమనార్హం. ఉపాసన జనవరి 31న కవలలకు జన్మనిచ్చిన విషయం తెలిసిందే. ఆరోజు రాత్రే సోషల్ మీడియాలో ఆనందం వ్యక్తంచేసిన చిరంజీవి.. మరుసటి రోజు మీడియాతో మాట్లాడారు. చాలా సంతోషంగా ఉందని.. అభిమానులు దీన్ని పండుగలా భావిస్తున్నారని అన్నారు. వారి ఆనందానికి అవధుల్లేవని తెలిపారు.

# నేను ఎక్కువగా వాడే పదం అది

“నేను రోజూ ఎక్కువగా వాడే పదం ఐ లవ్ యు. అది కూడా నా కూతురి కోసమే” అని అంటోంది హిందీ తార దీపికా పదుకొణె. కథల ఎంపికలో ఆచితూచి అడుగులేసే కథానాయికీమె. ప్రస్తుతం ఓవైపు తల్లిగా తన బాధ్యతల్ని నిర్వర్తిస్తూనే.. రాబోయే ప్రాజెక్టుల కోసం సన్నద్ధమవుతోంది. ఈ నేపథ్యంలోనే తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న దీపిక తన కుమార్తె గురించి కొన్ని ఆసక్తికర విషయాల్ని పంచుకుంది. “ఇప్పుడు నా ప్రపంచమంతా నా కూతురు దువా చుట్టూనే తిరుగుతుంది. ఆమె నాకు అన్నింటికన్నా ఎక్కువ” అంది. అలానే నేర్చుకోవడం అనేది రోజువారీ జీవితంలో భాగం కావాలని చెబుతోంది దీపిక. “కెరీర్ మొదట్లో పరిశ్రమను, కళను, మాధ్యమాన్ని అర్థం చేసుకోవడంపైనే ఉండేది.





# వాళ్లకు మనస్సాక్షి ఉండదా!

హిందీ చిత్రపరిశ్రమలో పబ్లిసిటీ సంస్కృతిని తీవ్రంగా విమర్శించింది నటి రకుల్ ప్రీత్ సింగ్. అంతేకాదు నటులు నిజాయతీగా పనిచేస్తే పీఆర్‌లు లేకపోయినా సొంత గుర్తింపుని పొందగలరని వ్యాఖ్యానించింది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న రకుల్ మాట్లాడుతూ.. “పీఆర్ వ్యవస్థలు ఒక స్థాయి వరకూ మాత్రమే పనిచేయగలవు. మనం కష్టపడి పని చేసినప్పుడే ఇండస్ట్రీలో దానికి తగిన ఫలితం వస్తుంది. గతంతో పోలిస్తే హిందీ చిత్ర పరిశ్రమలో పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. డబ్బు చెల్లించి ఇతరులపై బురద చల్లిస్తున్నారు. ఇంత నెగెటివిటీ సృష్టించే వాళ్లకు నిద్ర ఎలా పడుతుందో అని ఎప్పుడూ అనుకుంటాను. వాళ్లకు నిజంగా మనస్సాక్షి ఉండదా అనిపిస్తుంది. ఇలాంటి వాళ్లు ఎప్పటికైనా ఇబ్బందులు ఎదుర్కోక తప్పదు. నేను స్వయంగా ఎదిగి ఈ స్థాయికి వచ్చాను”అని అన్నారు. అంతేకాదు తాను నెలలో ఏ దుస్తులు ఎన్నిసార్లు వేసుకుంటున్నానో కూడా కొందరు ఫొటోగ్రాఫర్లు చెబుతున్నారు. ఈ విషయంలో ఓ హద్దు ఉండాలని చెప్పారు. అలానే తాను దుస్తులకు అంతగా ప్రాధాన్యం ఇవ్వనని తెలిపారు. రకుల్ తదుపరి ‘పతి పత్ని ఔర్ వో దో’లో నటిస్తుంది.

# నేర్పిన పాఠాలెన్నో!



ఒకానొక టైమ్‌లో అసలేం చేస్తున్నానా.. అనే ఆలోచనతోనే చిత్ర పరిశ్రమ నుంచి కొంతకాలం విరామం తీసుకున్నట్లు నటుడు మాధవన్ తెలిపారు. ‘సాలా ఖడూస్’ చిత్రానికి ముందు తను చేస్తున్న పనుల కారణంగా విశ్రాంతి అవసరమనిపించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆయన తన కెరీర్‌లోని పలు జ్ఞాపకాలను పంచుకున్నారు. “నేను స్విట్జర్లాండ్‌లో ఓ పాట చిత్రీకరణ కోసం రోడ్డు మధ్యలో నిల్చున్నాను. అక్కడే కూర్చున ఓ రైతు మమ్మల్ని నిర్లక్ష్యంగా చూడడం గమనించాను. ఆ సన్నివేశం నాకు బాధనిపించింది. అప్పుడు అతనివైపు చూసి చెన్నైకి రా నేనెవరో నీకు చూపిస్తానని మనసులో అనుకున్నాను. కానీ, వెంటనే ఓ ఆలోచన నాలో చేరింది. నటుడిగా ఎన్నో పాత్రలు చేసి స్టార్ అయ్యాను కానీ వ్యక్తిగతం నేను ఏం సాధించాను అనే ప్రశ్న నాలో మొదలైంది. అందుకే నన్ను నేను తెలుసుకోవడానికి షూటింగ్‌లకు స్వస్తి చెప్పి దేశవ్యాప్తంగా తిరిగాను.



# బ్లడీ రోమియోలో పూజాహెగ్డే?

దాదాపు నాలుగేళ్లుగా తెలుగు చిత్రసీమకు దూరంగా ఉంది మంగళూరు సోయగం పూజాహెగ్డే. బాలీవుడ్‌కు ప్రాధాన్యం ఇవ్వడంతో ఇక్కడ అవకాశాలు తగ్గిపోయాయి. అయితే వరుస ఫెయిల్యూర్స్ దృష్ట్యా ప్రస్తుతం ఈ భామ తెలుగు ఇండస్ట్రీపై దృష్టిపెడుతున్నది. ఇటీవలే దుల్కర్ సల్మాన్ నటిస్తున్న రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌లో ఆమెను కథానాయికగా ఖరారు చేశారు. ‘డీక్యూ 41’ వర్కింగ్ టైటిల్‌తో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. తాజా సమాచారం ప్రకారం తెలుగులో ఈ భామ మరో భారీ ప్రాజెక్ట్‌లో భాగం కాబోతున్నట్లు తెలిసింది. వివరాల్లోకి వెళితే.. సుజీత్ దర్శకత్వంలో నాని ‘బ్లడీ రోమియో’ అనే చిత్రంలో నటించబోతున్నారు.

# అందుకే అతనికి బ్రేకప్ చెప్పా!

కెరీర్ ఉన్నత స్థితిలో ఉన్నప్పుడు గతం తాలూకు చేదు జ్ఞాపకాలను గుర్తుచేసుకోవడం ఎవరికీ ఇష్టం ఉండదు. ముఖ్యంగా కథానాయికలు ఈ విషయంలో చాలా జాగ్రత్తలు పాటిస్తారు. కానీ మరాఠీ భామ మృణాల్ ఠాకూర్ అందుకు భిన్నం. తాజా ఇంటర్వ్యూలో మాజీ ప్రియుడి గురించి నిర్మొహమాటంగా తన అభిప్రాయాలను వ్యక్తం చేసిందీ భామ. తన వ్యక్తిగత ఇష్టాలను, స్వేచ్ఛను ఏ మాత్రం గౌరవించని వ్యక్తి కాబట్టే అతన్నుంచి దూరంగా వచ్చానని మృణాల్ ఠాకూర్ చెప్పుకొచ్చింది. ‘నేను ప్రతీ విషయంలో నిర్మొహమాటంగా, దూకుడు మనస్తత్వంతో ఉంటాను. అది అతనికి నచ్చలేదు. తన పద్ధతులకు అనుగుణంగా ఉండాలని కోరుకునేవాడు. సినిమాల్లో నటించడం కూడా అతనికి ఇష్టం లేదు. అందుకే ఆ బంధం నుంచి బయటపడ్డా. బ్రేకప్ అయిపోయినందుకు ఏమాత్రం బాధపడలేదు.



Printed, Published and Owned by **B.PRAMOD KUMAR**, B258, Phase1, Vanasthalipuram, Hyderabad 70. Printed at Garuda Printers, Plot No.91, Sri Ramnagar Colony, Kharmanghat, Hyderabad500035, Telangana. Published at H.No. B258, Phase1, Vanasthalipuram, Hyderabad500070, Telangana. Editor : **N.Ramakrishna Reddy**, email: citytimestd@gmail.com, **RNI: APTEL/2001/5896**